

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



సంపుటి 7 | సంచిక 293 | కర్నూలు | మంగళవారం, 05 మార్చి 2024 | పేజీలు 08 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad


# ఆంధ్రప్రదేశ్ కోసమే టీడీపీ-జనసేన పొత్తు



- అభివృద్ధి ఏదో.. దోపిడీ ఏదో గుర్తించండి
- కియాను తెచ్చి 12 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం
- జగన్ పాలనలో అంతా విధ్వంసమే
- వలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తాం
- పెనుకొండ సభలో చంద్రబాబు వెల్లడి

పెనుకొండ,మార్చి4(ఆర్ఎన్ఎ):స్వార్థం కోసం తెదేపా-జనసేన కలవలేదని.. ఆంధ్రప్రదేశ్‌ను రక్షించు కునేందుకే కలిశాయని తెలుగుదేశం అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. పెనుకొండలో నిర్వహించిన ' రా.. కదలిరా' సభలో ఆయన మాట్లాడారు. ఏది అభివృద్ధో..?ఏది దోపిడీనో.. గుర్తించి వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటేయాలని పిలుపునిచ్చారు. సాగునీరు ఇస్తే చాలు.. రాయలసీమ రైతులు బంగారం పండిస్తారు. అనంతపురం జిల్లా అంటే నాకు ఎంతో ఇష్టం. అత్యంత తక్కువ వర్షపాతం ఉన్నది ఇక్కడే. కరవు జిల్లాను సస్యశ్యామలం చేయాలని తెదేపా హయాంలో సంకల్పించాం. కియా పరిశ్రమ తెచ్చి వేలమందికి ఉపాధి కల్పించాం. గొల్లపల్లి రిజర్వాయర్‌ను 18 నెలల్లో పూర్తి చేశాం. కియాలో ఇప్పటివరకు 12 లక్షల కార్లు తయారయ్యాయి. దీని వల్ల ప్రత్యక్ష, పరోక్షంగా 50 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. - (శ్రీచక్ర, న్యూస్)

7

# శ్రీశైలంలో వైభవంగా శివరాత్రి ఉత్సవాలు

**శ్రీశైలం, మార్చి4(శ్రీచక్ర) :**

శ్రీశైలం మల్లికార్జున స్వామివారి పుణ్యక్షేత్రంలో శివరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలను తిలకించేందుకు తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. సోమవారం నల్లమల అడవుల నుంచి భారీ సంఖ్యలో భక్తులు కాలినడకన శ్రీశైలానికి చేరుకుంటున్నారు. నాగులూటి నుంచి పెద్దచెరువు, భీమునికొలను, కైలాస ద్వారం లాంటి దట్టమైన అటవీ ప్రాంతాల నుంచి భక్తులు పాదయాత్ర చేసుకుంటూ శ్రీశైలానికి వేలాదిగా తరలివస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఇవాళ రాత్రి 7 గంటలకు స్వామి అమ్మవార్లకు మయూర వాహన సేవ, గ్రామోత్సవం నిర్వహించనున్నారు.

# టెన్త్ విద్యార్థుల హాల్‌టిక్కెట్లు విడుదల

**అమరావతి,మార్చి4(శ్రీచక్ర) :**

ఏపీలో పదో తరగతి పరీక్షల హాల్ టిక్కెట్లు విడుదలయ్యాయి. ఈ హాల్‌టిక్కెట్లను అధికారిక వెబ్‌సైట్ నుంచి విద్యార్థులే నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డౌన్‌లోడ్‌కు విద్యార్థి పేరు, జిల్లా పేరు, పాఠశాల పేరు, పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. మార్చి 18 నుంచి 30 వరకు టెన్త్ పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45గంటల వరకు నిర్వహించనున్నారు.

# ఏపీ ప్రభుత్వానికి హైకోర్టులో గట్టి షాక్

- టెట్, డీఎస్సీ పరీక్షల మధ్య నాలుగు వారాల గడువు ఉండాలి



**అమరావతి,మార్చి4(శ్రీచక్ర) :**

టెట్, డీఎస్సీ పరీక్షలకుసంబంధించి ఏపీ ప్రభుత్వానికి హైకోర్టులో గట్టి షాక్ తగిలింది. టెట్, డీఎస్సీ పరీక్షల మధ్య నాలుగు వారాలు కనీస సమయం ఉండాలని హైకోర్ట్ తీర్పునిచ్చింది. మార్చ్ 15 నుంచి ఇచ్చిన డీఎస్సీ షెడ్యూల్‌ను ధర్మాసనం సస్పెండ్ చేసింది. టెట్ పరీక్ష ఫలితాలు మార్చి 14న వస్తున్నాయని , మార్చి 15 నుంచి డీఎస్సీ పరీక్షలు పెట్టడంపై హైకోర్ట్‌లో పలువురు విద్యార్థులు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై సోమవారం హైకోర్టులో విచారణకు రాగా... పిటిషనర్ల తరపున న్యాయవాది జువ్వాడి శరత్ చంద్ర వాదనలు వినిపించారు. కేవలం ఒక్క రోజు సమయంలో విద్యార్థులు (÷ూబిబీటaనిబిబ) ఎలా ప్రిపేర్ అవుతారని శరత్ చంద్ర ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఎప్పుడు అటువంటి షెడ్యూల్ ఇవ్వలేదని వాదించారు. నిరుద్యోగుల హక్కులను హరిస్తున్నారని న్యాయవాదలు ఆందోళన వ్యక్తం చేశారు. పిటిషనర్ల తరపున న్యాయవాదుల వాదనలను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు.. మార్చ్ 15 నుంచి ఇచ్చిన డీఎస్సీ షెడ్యూల్‌ను సస్పెండ్ చేసింది. టెట్ ఫలితాలు, డీఎస్సీ పరీక్షలకు నాలుగు వారాలు కనీసం సమయం ఉండాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఐదేళ్ల తరువాత ఇచ్చిన షెడ్యూల్ ఎలాంటి ప్రణాళిక లేకుండా ఇవ్వడంపై హైకోర్ట్ అభ్యంతరం వ్యక్తం చేసింది.

# తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- ఆన్‌లైన్ విధాలా సహకారం అందిస్తాం
- ఆదిలాబాద్ కేంద్రంగా 6వేల కోట్ల పనులకు శ్రీకారం
- విద్యుత్, రైల్వే ప్రాజెక్ట్ పనులు ప్రారంభించిన ప్రధాని మోడీ
- తెలంగాణకు పెద్దన్నలా సహకరించాలన్న సిఎం రేవంత్
- ఆదిలాబాద్ పర్యటనలో ప్రధానికి ఘనంగా స్వాగతం



**ఆదిలాబాద్,మార్చి4(శ్రీచక్ర) :**

కేంద్రంలోని భాజపా ప్రభుత్వం దేశాభివృద్ధికి కృషి చేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆదిలాబాద్‌లో రూ. 7వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. రామగుండం ఎన్టీపీసీలో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని జాతికి అంకితం చేశారు. దీంతో పాటు రైల్వే అభివృద్ధి పనులను ప్రారంభించారు. దేశంలోని అనేక రాష్ట్రాలు అభివృద్ధిలో దూసు కెళ్తున్నాయి. తెలంగాణ ఏర్పడి పదేళ్లు అయింది. ఈ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని అన్నారు. పేదలు, దళితులు, ఆదివాసీల అభివృద్ధికి కృషి చేస్తుంది. గత పదేళ్లలో పేదరికం నుంచి 25 కోట్ల మంది బయటపడ్డారని మోదీ అన్నారు. ఆదిలాబాద్‌లో వర్చువల్ విధానంలో రూ. 6 వేల కోట్ల ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన ఆయన.. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. 'రాష్ట్రాభివృద్ధికి సీఎం రేవంత్‌కు సంపూర్ణంగా సహకరిస్తాం. తెలంగాణలో గడిచిన పదేళ్లలో రూ. 56 వేల కోట్లకుపైగా పనులు ప్రారంభించాం. అభివృద్ధిలో కొత్త అధ్యయనాన్ని లిఖించాం అని అన్నారు. అంబారీ - ఆదిలాబాద్ - పింపాలకుట్టీ రైల్వే విద్యుద్దీకరణను జాతికి అంకితం చేశారు. మంచిర్యాల జిల్లా రామగుండంలోని ఎన్టీపీసీ రెండో థర్మల్ పవర్ యూనిట్‌ని ప్రారంభించారు. దేశంలో నేడు జరుగుతున్న అభివృద్ధికి ఆదిలాబాద్ ఓ ఉదాహరణగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. రామగుండం ఎన్టీపీసీ స్టేజ్ వన్ పవర్ ప్లాంట్‌ను జాతికి అంకింత చేసిన ప్రధాన మంత్రి వర్చువల్‌గా పలు శంకుస్థాపనలు చేశారు. ములుగు, బేలాలో రెండు జాతీయ రహదారులకు, ఆరు ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడిన ప్రధాని తెలంగాణ ప్రజల కలల సాకారానికి కేంద్రం ఎప్పుడూ ముందే ఉంటుందని తెలియజేశారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తవుతుందని... అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలని తాము ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు.



## గ్రామాలలో తాగునీటి సమస్య పరిష్కారించాలి



**పెద్దకడబూరు, మార్చి 4 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట, మేకడోన, చిన్నకడబూరు, కంబలదిన్నె తదితర గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలని సోమవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈఓఆర్డీ జనార్ధన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్ మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తుందని, దీనిని దృష్టిలో ఉంచుకుని ఎంపీడీఓ మరియు ఆర్ డబ్ల్యూఎస్ నిర్లక్ష్యం వహించకుండ తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎల్లెల్సీ కాలువలో నీరు ప్రవహిస్తున్నదని మండలంలో ఉన్న చెరువులు, నీటి కుంటలు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు తాగునీటితో నింపి ప్రజలకు, పశువులకు దాహార్తిని తీర్చడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఈఓఆర్డీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిన్న రాముడు, తిక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



**పెద్దకడబూరు, మార్చి 4 (శ్రీచక్ర) :**

అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఏపీయుడబ్ల్యూజే జిల్లా, తాలూకా కమిటీ పిలుపు మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీయుడబ్ల్యూజే నాయకులు ఈరన్న, పుల్లయ్య, భీమన్న, రామన్న, నారాయణ, మల్లికార్జున, ఏలియస్, లింగమూర్తి, రాజు మాట్లాడుతూ ఈ నెల 12 లేదా 13 తేదీలలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతున్న నేపథ్యంలో రెవిన్యూ అధికారులు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ ముందే జర్నలిస్టులకు ఇచ్చే ఇళ్ల స్థలాల మంజూరు ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు.

## శ్రీశైలానికి తరలి వెళ్లిన శివస్వాములు



**పెద్దకడబూరు, మార్చి 4 (శ్రీచక్ర) :**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివదీక్ష బూనిన శివస్వాములు శుక్రవారం శ్రీశైలానికి ఇరుముడి సమర్పించేందుకు అత్యంత భక్తిశ్రద్ధలతో బయలుదేరారు. గ్రామ సర్పంచ్ చిన్న మహాదేవ, గ్రామస్థుల ఆధ్వర్యంలో చిన్నారులు, మహిళలు కలసాలతో బ్యాండు మేళాలతో గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లారు. శివస్వాములు ఓం నమశ్శివాయ నామ స్మరణతో గ్రామస్థులు పూజలు అందుకొంటూ శ్రీశైల మల్లికార్జునస్వామికి ఇరుముడిని సమర్పించి మొక్కులు తీర్చుకొనేందుకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## దేశ ముఖచిత్రాన్ని మార్చిన ప్రధాని మోడీ

**ఆదిలాబాద్,మార్చి4(శ్రీచక్ర):**

ఆదిలాబాద్‌లో బీజేపీ నిర్వహించిన సభలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. పదేళ్లలో దేశ ముఖచిత్రాన్ని ప్రధాని మోదీ మార్చేశారని అన్నారు. అభివృద్ధిక ఇదేశాన్ని నమూనాగా నిలిపారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుంచి బీజేపీకి 17 సీట్లు రావాలి. కేసీఆర్ పార్టీ నిన్నటి పార్టీ. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేసే పరిస్థితి లేదు. కుటుంబ, అవినీతి పాలనను కేసీఆర్ తెలంగాణ ప్రజలపై రుద్దారని మండిపడ్డారు. ఆర్థిక వ్యవస్థ బలపడితే దేశంపై విశ్వాసం పెరుగుతుంది. పేదలు, దళితుల అభివృద్ధికి కేంద్రం అనేక చర్యలు చేపట్టింది. వచ్చే పదేళ్లలో భారత్ అభివృద్ధిపరంగా మరింత ముందుకెళ్తుంది. కేంద్రం తీసుకున్న చర్యలతో దేశవ్యాప్తంగా 25కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

- **స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై వెంటనే పరిష్కరించాలి**
- **పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ కృష్ణకాంత్**

**కర్నూలు, మార్చి 4(శ్రీచక్ర):**

కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 77 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో ఫేస్ బుక్ చూస్తుంటే, రవికుమార్ అనే పేరుతో ఉన్న పేస్ బుక్ ఖాతా నుండి మిలాన్ డే గురించి లింకు పంపినాడు. ఆ లింక్ ను లైక్ చేసి క్లిక్ చేయడం జరిగింది. నాకు ఫోన్ చేసి వాట్సప్ కు హాయ్ అని చెప్పాడు. రూ. 550 మెంబర్ షిప్ చలనా చార్జీలు అని, డబ్బులు వేస్తే లక్కీడ్రా వస్తుందని రూ. 2 వేలు వేయించుకున్నాడు. లక్కీడ్రా క్రింద మొత్తం రూ. 2 లక్షల 5 వేలు వచ్చాయని చెప్పి 10 శాతం కమిషన్ క్రింద రూ. 20 వేలు కట్టించుకున్నాడు. నా బ్యాంకు ఖాతా కు మొత్తం వేస్తామని చెప్పి, కొత్త బ్యాంకు ఖాతా అని, యు పి ఐ డి పని చేస్త లేదని, సర్వర్ బిజి ఉందని, సర్వీస్ చార్జీలు అని వివిధ కారణాలతో మొత్తం రూ. 70 వేలు నసీర్ అనే పేరు గల ఫోన్ పే కు వేయించుకుని తెలియని వ్యక్తులు మోసం చేశారని వెల్దుర్తి మండలం, రామళ్ళకోట గ్రామానికి చెందిన ఖలీల్ భాష ఫిర్యాదు చేశారు. సీడ్ పత్తి విత్తనాలు మరియు దూది పత్తి కలిపి మొత్తం 15 క్వింటాళ్లు మా నుండి కోనుగోలు చేసి వారంలోపు డబ్బులు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేసిన మహబూబ్ నగర్ జిల్లా, అయిజ మండలం కు చెందిన శివశెట్టి మరియు ఏజెంట్ జాల మంచి ఈడిగ నారాయణ ల పై చర్యలు తీసుకోవాలని కోసిగి మండలం, దొడ్డి బెళగల్ కు చెందిన రైతులు బి. నాగేంద్ర, హనుమంతు, తిక్కస్వామి, చంద్రన్నలు ఫిర్యాదు చేశారు. టెలిగ్రాం యాప్‌లో కమిషన్ బేసిస్ లో డబ్బులు ఇస్తామని ఆశ చూపించి జూమతో పేరుతో పార్ట్ టైం ఉద్యోగాలు ఉన్నాయని, ఆన్ లైన్ లింకులు పంపి, వేర్వేరు సుమారు 10 బ్యాంకు ఖాతాలలో రూ. 7 లక్షలు వేయించుకుని మోసం చేశారని ఆ డబ్బులు తిరిగి ఇవ్వాలంటే ఇంకా 50 శాతం డిపాజిట్ చేయాలని చెబుతూ మోసం చేస్తున్నారని కర్నూలుకు చెందిన షాషావలి ఫిర్యాదు చేశారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి, హైదరాబాద్ ఐ టీ సి ఇన్ఫోటేక్ పేరుతో ఫేక్ కాల్ లెటర్ ఇచ్చి రూ. 2 లక్షల 85 వేలు తీసుకొని కర్నూలుకు చెందిన సాయికిరణ్ మోసం చేశారని, డబ్బులు తిరిగి ఇవ్వకుండా దుర్భాషలాడుతున్నాడని కర్నూలు, ముజఫర్ నగర్ చెందిన సంతోష్ కుమార్ ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐలు పాల్గొన్నారు.



# కర్నూలు అభివృద్ధి కోసం 6 గ్యారెంటీలు





- **నియోజకవర్గం మొత్తం పర్యటించి సొంతంగా మేనిఫెస్టో**
- **మౌర్య ఇన్‌లో నాయకులు, కార్యకర్తల మధ్య మేనిఫోస్టో ఆవిష్కరణ**
- **ఐదేళ్లలో 6 గ్యారెంటీలు అమలుచేయకపోతే రాజకీయాల నుండి తప్పుకుంటానన్న టీడీపీ అభ్యర్థి భరత్**

**కర్నూలు, మార్చి 4 (శ్రీచక్ర):**

కర్నూలు నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించి నగరాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు 6 గ్యారెంటీలతో మేనిఫెస్టో రూపొందించినట్లు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ వెల్లడించారు. సోమవారం నగరంలోని మౌర్య ఇన్‌లో 6 గ్యారెంటీల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన టిడిపి నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. పదేళ్లపాటు ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకొని ప్రత్యేకంగా ఈ మేనిఫెస్టోను తయారుచేశానన్నారు. కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీ చేయడం, కొత్త పరిశ్రమలు తీసుకురావడం, మహిళలకు భద్రత, ఆర్థిక భరోసా, ప్రతి ఇంటికి సంక్షేమం, అందరికీ ఆరోగ్యం బాగుండాలి అందులో మన కర్నూలు ముందుండాలి, కర్నూలుకు రాష్ట్ర హైకోర్టు బెంచ్ పేరుతో ఆరు గ్యారెంటీలను ఆయన ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ సూపర్ 6 పథకాలతో పాటు తన ఆరు గ్యారెంటీలను అమలుచేస్తానన్నారు.

**6 గ్యారెంటీల అమలుతో అభివృద్ధిలో కర్నూలు ముందంజ..**

ఈ 6 గ్యారెంటీలను అమలు చేయడం ద్వారా నగరం అభివృద్ధిలో ఎంతో ముందుకెళుతుందని టి.జి భరత్ తెలిపారు. కుల, మత బేధాలు లేకుండా అన్ని వర్గాలకు మేలు జరిగేలా తాను కృషి చేస్తానన్నారు. పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో ప్రతి ఒక్కరికీ అందాలంటే తనలాంటి సరైన నాయకుడు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ శ్రేణులందరూ రానున్న 45 రోజుల పాటు వీటిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. తాను గెలిచి తమ ప్రభుత్వం వచ్చాక ఐదేళ్లలో ఈ గ్యారెంటీలు అమలు చేయని పక్షంలో 2029 ఎన్నికల్లో ప్రజలు తనకు ఓటు వేయొద్దని, తానే రాజకీయాల నుండి తప్పుకుంటానని టి.జి భరత్ స్పష్టం చేశారు.

**ఈ 6 గ్యారెంటీలే నాకు భగవద్గీత, బైబిల్, ఖురాన్..**

తనకు కుల, మత బేధాలు లేవని టి.జి భరత్ తెలిపారు. ఈ ఆరు గ్యారెంటీలే తనకు భగవద్గీత, బైబిల్, ఖురాన్‌తో సమానమన్నారు. నాయకులు, కార్యకర్తలందరూ సమిష్టిగా కష్టపడితేనే ఫలితం ఉంటుందన్నారు. ప్రత్యర్థులు కేవలం కులంతో రాజకీయం చేస్తారన్నారు. తాము మాత్రం ప్రజాసేవ, అభివృద్ధి అనే మంత్రంతో ప్రజల్లో ఉంటున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు పొరపాటు చేయకుండా టిడిపికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, పరిశీలకులు శ్రీనివాసమూర్తి, జనసేన ఇంచార్జి అర్షద్, కార్పోరేటర్లు పరమేష్, జకియా అక్సారీ, కైపా పద్మలతారెడ్డి, విజయ కుమారి, టిడిపి నేతలు సోమిశెట్టి నవీన్, మన్సూర్ ఆలీఖాన్, అబ్బాస్, సంజీవలక్ష్మి, ముంతాజ్, శివరాజ్, రామాంజనేయులు, రాజ్యలక్ష్మి, మారుతీశర్మ, బొల్లెద్దుల రామకృష్ణ, గున్నామార్క్, తిమ్మోజీ, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మనిషికి ఆరోగ్యాన్ని మించిన సంపద లేదు

- **దురాలవాట్లకు దూరంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యంతో జీవించగలం**
- **సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ వెల్లడి**

**కర్నూలు, మార్చి 4(శ్రీచక్ర):**



మనిషికి ఆరోగ్యాన్ని మించిన సంపద లేదని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. సోమవాంనాడు కర్నూల్ నగరంలోని చదువుల రామయ్య నగర్ లో చంద్ర రాజేశ్వరరావు సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ కోట్ల రూపాయల ఆస్తులు ఉన్న ఆరోగ్యం సరిగా లేకపోతే వారి జీవితం దుర్భరంగా ఉంటుందని వివరించారు అందుకే ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని మించిన సంపద మరొకటి లేదని గుర్తించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మనదేశంలో పోషకాహార లోపం వల్ల చాలామంది వివిధ రకాల వ్యాధులకు గురవుతున్నారని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ పరిస్థితులకు అనుగుణంగా పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా జీవించాలని అన్నారు. ముఖ్యంగా నీటి కాలుష్యం వల్ల కలరా, టైఫాయిడ్, పసిరికలు ,అమీబియాసిస్ వంటి అనేక వ్యాధులు వస్తున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని వాడాలని ఆయన సూచించారు. అలాగే చాలామంది ఆల్కహాల్ కు బానిసలుగా మారుతున్నారని వివరించారు. ఆల్కహాల్ తీసుకోవడం వల్ల జీర్ణకోశ వ్యాధులతో పాటు లివర్ సిరోసిస్ వంటి ప్రాణాంతక వ్యాధులు కూడా వస్తాయని ఆయన వివరించారు.. ఒకసారి లివర్ సిరోసిస్ వంటి వ్యాధి వచ్చింది అంటే మనిషి ప్రాణానికే ప్రమాదం అని ఆయన చెప్పారు ఇందు కు సంబంధించి చికిత్సలు కూడా చాలా ఖరీదైనమని ఆయన తెలిపారు .అలాగే చాలామంది పొగాకు వినియోగిస్తున్నారని దీని వల్ల 18 రకాల క్యాన్సర్లు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. పొగాకు తాత్కాలికంగా ఉత్తేజాన్ని ఇచ్చినప్పటికీ దీర్ఘకాలంలో మనిషి ప్రాణానికి ప్రమాదకరంగా మారుతుందని ఆయన వివరించారు. ముఖ్యంగా చదువుల రామయ్య నగర్ వంటి పేదల నివసించే ప్రాంతంలో ప్రజలకు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎలా అనే అంశంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని వివరించారు. ప్రజలు చిన్నపిల్లల ఆరోగ్యం పట్ల కూడా అవగాహనతో మెలగాలని సూచించారు. ముఖ్యంగా అపరిశుభ్రత ఉండటం వల్ల దోమలు వ్యాప్తి చెంది దోమ కాటు వల్ల ఎంతోమంది ఎన్నో రకాల వ్యాధులకు గురవుతున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరు తాము తీసుకునే ఆహారంలో పోషక విలువలు ఉండేలా చూసుకోవాలని ,పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు వంటి వాటిని తమ ఆహారంలో తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చు అని తెలిపారు. ప్రజలు బయటికి వెళ్లినప్పుడు మాస్కు ధరించడం వల్ల వివిధ రకాల అలర్జీలు రాకుండా కాపాడుకోవచ్చని డాక్టర్ శంకర్ శర్మ సూచించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు ప్రజలకు మెరుగైన సౌకర్యాలను అందించడంతోపాటు పోషక ఆహారాన్ని అందించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. చదువుల రామయ్య నగర్ లో ఉన్న పేదల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జగన్నాథం, రామకృష్ణారెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం, భద్రత మన ముఖ్య లక్ష్యం

- ఎస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి జాతీయ ఛైర్మెన్ డా. కొప్పుల విజయ్ కుమార్

**కడప, మార్చి 4(శ్రీచక్ర):**

ప్రజల ఆరోగ్యం, భద్రత తమ ముఖ్య లక్ష్యం అని సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ఛైర్మెన్ డా. కొప్పుల విజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జాతీయ భద్రత దినోత్సవం సందర్భంగా కడప జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ పని వద్ద, దాని చుట్టూ ఉన్న కమ్యూనిటీలలో భద్రత, ఆరోగ్యం, శ్రేయస్సును ప్రోత్సహించడానికి భారతదేశం జాతీయ భద్రతా దినోత్సవాన్ని జరుపుకుంటుందన్నారు. భద్రతను ప్రోత్సహించడంతో పాటు, వ్యక్తులు, సంస్థలను ఒకే విధంగా రక్షించే భద్రతా సంస్కృతిని సృష్టించడం, ప్రమాదాలు, గాయాలను నివారించడానికి చురుకైన చర్యలు తీసుకోవడం లాంటి ప్రాముఖ్యతను తెలియ చేస్తుందన్నారు. 1972లో తమిళనాడులోని ఎరువుల కర్మాగారంలో జరిగిన ఘోర ప్రమాదంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు, ఇది భారతదేశంలో జాతీయ భద్రతా దినోత్సవాన్ని స్థాపించడానికి దారితీసిందని ఆయన తెలిపారు. ఈ రోజు భద్రత గురించి అవగాహన పెంచడానికి మరియు భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడానికి వ్యక్తులు, సంస్థలను ప్రోత్సహించడానికి జాతీయ ప్రచారంగా పరిణామం చెందింది. రహదారి భద్రత, వృత్తిపరమైన భద్రత, మానవ ఆరోగ్యం, పర్యావరణ భద్రత ఇందులో ఉన్నాయని అయన సూచించారు. వివిధ మతాలతో పాటు, వివిధ రకాల వేడుకలు, ఉత్సవాలు జరుపుకుంటున్న మన దేశంలో ముఖ్యంగా పండుగలు లేదా ఇతర సంఘటనల సమయంలో దేశాన్ని కాపాడటానికి, వివిధ అవాంఛిత సంఘటనల నుండి ప్రజలను రక్షించడానికి అన్ని రక్షణ దళాలు తమ కర్తవ్యంలో ఎల్లప్పుడూ ముందుంటాయని ఆయన అన్నారు. పోలీసులు, కమాండోలు, ఇతర భద్రతా దళాల వంటి భద్రతా దళాల కృషిని అభినందించడానికి జాతీయ భద్రతా దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా నిరంతరం ప్రజల భద్రత, దేశ సంక్షేమం కోసం పని చేస్తున్న అన్ని రకాల భద్రత సిబ్బందికి కృతజ్ఞతలు, అభినందనలు తెలియచేశారు.



# జగన్ చూపు జనం వైపు





- పొత్తుల వైపు చంద్రబాబు నాయుడు
- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మార్చి 4, (శ్రీచక్ర) :**

ప్రజలకు మంచి చేశానని ధైర్యంతో జగన్ ఎలక్షన్లకు వస్తున్నాడని పొత్తులను నమ్ముకొని చంద్రబాబు నాయుడు ఎలక్షన్లకు వస్తున్నాడని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన పట్టణంలోని 19వ వార్డులో ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, తనయుడు రాచ మల్లు రాఘవేంద్ర రెడ్డి తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 19 వ వార్డు ఇన్చార్జ్ నీలాపురం చాంద్ బాషా ఎన్నికల ప్రచారంలో భాగంగా తన వార్డుకు విచ్చేసిన ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డికి తన అనుచర గణంతో గుర్రాలపై వైసీపీ జెండాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తో గత ప్రభుత్వాలలో ఎన్నడే గాని ఈ వార్డులో ఇంత అభివృద్ధి జరగలేదని కేవలం జగనన్న ప్రభుత్వంలో ,రాచమల్లు ఆధ్వర్యంలోనే జరిగిందని గుర్తు చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 19వ వార్డులో అధికంగా ముస్లిం సోదరులు, వారిలోనూ పేదవారే అధికంగా వున్నారని, వీరంతా తాము వైసీపీ హయాంలో జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో లబ్ధి పొందామని, ఆసరా, చేయూత, రుణమాఫీ, అమ్మఒడి, నాడు నేడు, తదితర పథకాల ద్వారా లబ్ధి పొందామని, కావున తిరిగి జగన్ నే గెలిపించుకుంటామని, బూటకపు హామీలు ఇచ్చే చంద్ర బాబు ను గెలిపించే ప్రసక్తే లేదన్నారని వివరించారు. ప్రజల తీర్పు రానున్న ఎన్నికల ఫలితాల నాటికి తేలే అవ కాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైస్ ఛైర్మన్ పాత కోట బంగారు మునిరెడ్డి, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషా రెడ్డి, వైసీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, నాయకులు పాత కోట బలరామిరెడ్డి, కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మీదేవి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజల మద్దతు టిడిపికే



**ప్రొద్దుటూరు, మార్చి 4, (శ్రీచక్ర) :**

పేద ప్రజల మద్దతు టిడిపికే అని 75వరోజు బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం 75వరోజు మునిసిపల్ పరిధిలోని 12వవార్డు నందు తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, నాయకులు నంద్యాల కొండారెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, స్థానిక మైనార్టీ నాయకులు అబ్దుల్ రసూల్, ఫరూక్, చాంద్ బాషా, రసూల్ గౌస్, రియాజ్, ఖాదర్ బాషా, అజీస్, ఖలందర్, అఫ్రోజ్, నాయబ్, మౌల, మహబూబ్ బాషా, నుర్మహమ్మద్, సద్దాం, రసూల్, రాజుపాలెం మాజీ ఎంపిపి ధనిరెడ్డి రామచంద్రారెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, అర్కటవేముల మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ వద్దిబాలుడు, కాకుమాని ఆనంద్, యర్రన్న, తలారిపుల్లయ్య, పాములేటి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు ప్రభుత్వ నిబంధనలకు లోబడి నడుచుకోవాలి

- సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం రామ్ నాయక్
- సబ్ ఇన్స్పెక్టర్ ఎం సైదు బాబు



**పామూరు, మార్చి 04 (శ్రీచక్ర) :**

ఆటో డ్రైవర్లు ప్రభుత్వ నిబంధనలకు లోబడి, బాధ్యతాయుతంగా నడుచుకోవాలని వారన్నారు. ముఖ్యంగా వాహన పత్రాలను కలిగి ఉండి, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని వారు సూచించారు. డ్రైవర్లు మత్తు పదార్థాలకు, మద్యానికి దూరంగా ఉండి, ప్రయాణికులతో సభ్యత సంస్కారంగా నడుచుకొని వారిని గమ్యస్థానాలకు చేర్చాలని వారు సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

# చలివేంద్రంను ప్రారంభించిన ఉగ్ర ,పువ్వాడి, బొల్లా.

**పామూరు, మార్చి 04 (శ్రీచక్ర) :**

ఎండల తీవ్రత మొదలవుతున్నడంతో ప్రయాణికులకు మంచి నీరు అందించేందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు సహకారంతో సోమవారం పట్టణంలోని కందుకూరు రోడ్డు నందు చలివేంద్రం టిడిపి నాయకులు డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# 42వ వార్డులో టి.జి భరత్ భరోసా యాత్ర కార్యక్రమం



**కర్నూలు, మార్చి 4(శ్రీచక్ర):**

తనను గెలిపిస్తే ప్రజలందరికీ మేలు చేస్తానని కర్నూల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. సోమవారం 42వ వార్డు పరిధిలోని రాజీవ్ నగర్, బాబా బృందవన్ నగర్, వాణిజ్య నగర్‌లో ఆయన టి.జి భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టి ప్రజలను కలిశారు. ఇంటింటికీ వెళ్లి కర్నూల్ అభివృద్ధి కోసం స్వయంగా రూపొందించిన ఆరు గ్యారంటీల కరపత్రాలను అందించారు. వచ్చే ఎన్నికల్లో తాను గెలిచి.. తమ ప్రభుత్వం రాగానే ఈ ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తానని హామీ ఇచ్చారు. అందరికీ సంక్షేమంతో పాటు యువతకు ఉద్యోగాలు, మహిళలకు భద్రతా, ఆర్థిక భరోసా కల్పించడంతోపాటు నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చెప్పారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ప్రజల జీవితాలు బాగుపడతాయన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి తప్పకుండా ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వలీ, హరి, జూటురు నరేష్, తిమ్మారెడ్డి, చంద్రశేఖర్, రంజిత్, సత్యారెడ్డి, రామకృష్ణ, షాషావలీ, సురేఖా, లక్ష్మీదేవి, ఉమా శ్రీ, మాధవి, అఫ్రీన్, గోవిందమ్మ, షాహిదా, అయ్యన్న, షేక్ హాజ్ మున్నీసా, నసీమా, యస్మిన్ తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# స్పందనలో జేసీకి ఫిర్యాదు చేసిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరుచరిత



**కర్నూలు, మార్చి 4( శ్రీచక్ర)**

పాణ్యం వైసీపీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, అతని అనుచరులు భూ కబ్జాలపై, అక్రమాలపై గౌరు చరిత రెడ్డి ఈ మధ్య ఆరోపణలు చేయడంతో, రామభూపాల్ రెడ్డి నా మీద ఏమైనా ఆధారాలు ఉంటే నీరుపించండి,అంతేకాకుండా ఏమైనా ఉంటే కలెక్టర్ కి సమర్పించాలని ఇటీవల కొరడం తో, సోమవారం స్పందన కార్యక్రమం లో కలెక్టర్ లేకపోవడంతో జాయింట్ కలెక్టర్ మౌర్యనీ కలిసి కాటసాని చేసిన భూ కబ్జాలు అక్రమాలపై విచారణ జరిపి, కమిటీ వేసి బాధితులకు న్యాయం చేయాలని వినతి పత్రం పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల నాయకులు గుట్టపాడు సర్పంచ్ మోహన్ రెడ్డి, పాలకొలను సుధాకర్ రెడ్డి, కల్లూరు మండలం నాయకులు పుసులురు ప్రభాకర్ రెడ్డి, మాదేష్, శేఖర్ చౌదరి, రాయలసీమ విద్యార్థి విభాగం జేఏసీ చైర్మన్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# టెంపో బోల్తా రైతు మృతి

**పెద్దకడబూరు, మార్చి 4 (శ్రీచక్ర) :**



పెద్దకడబూరు మండల పరిధిలోని కంబళదిన్నె గ్రామానికి చెందిన నాగేంద్ర అనే రైతు బ్యాడిగ మిరపను అమ్మేందుకు వెళ్లి కర్ణాటకకు మిరప లోడుతో వెళుతున్న టెంపో బోల్తా పడి మృత్యువాత పడ్డారు. తాను పండించిన మిరపను బ్యాడిగలో అమ్మేందుకు టెంపోలో నాగేంద్ర వెళ్లారు. అయితే మిరప లోడుతో వెళుతున్న టెంపో టైర్ పగిలి బోల్తా పడింది. దీంతో నాగేంద్ర తలకు బలమైన గాయాలయ్యాయి. తోటి రైతులు తీవ్రంగా గాయపడిన బాధితుడిని చికిత్స కర్ణాటకలోని బళ్లారి ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించి మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు తెలిపారు. రైతు మరణవార్త తెలియగానే కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. మృతునికి భార్య జయలక్ష్మీ, ఒక కుమారుడు ఉన్నారు. మృతుని కుటుంబానికి రూ. 20 వేలు ఆర్థిక సహాయం రైతు మృతి సమాచారంతో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి సోమవారం నాగేంద్ర మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. మట్టి ఖర్చులకు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తరుపున రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర ప్రకాశం/రాజమండ్రి

# టీ తాగాలన్నా, రాజకీయ విశ్లేషణ వినాలన్నా ఏకైక వేదిక మాలి టీ కొట్టు





- పట్టణంలోని ప్రముఖులంతా ఒకేచోట కనిపించే ప్రదేశం మాలి టీ కొట్టు

**పామూరు, మార్చి 04 (శ్రీచక్ర) :**

రాష్ట్రంలో టిడిపి జనసేన ప్రభుత్వం వస్తుంది అని కొందరు ,రాదు రాదు వైసిపి ప్రభుత్వమే వస్తుందని మరికొందరు, కనిగిరి నుంచి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విజయం ఖాయమైందని కొందరు, లేదు లేదు దద్దాలకు కూడా అవకాశం ఉందని మరికొందరు చర్చోప చర్చలు జరిపే ఏకైక ప్రదేశం పట్టణంలోని నెల్లూరు రోడ్డు నందు గల మాలి టీ కొట్టు వేకువ జాము చల్లటి వాతావరణం లో, మిత్రుల, శ్రేయోభిలాషుల శుభోదయం పలకరింపులతో సందడి గా కనిపించే పట్టణంలోని ఏకైక ప్రదేశం మాలి టీ కొట్టు. పట్టణంలోని మాజీలు, తాజా ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలకు ఒక వేదికగా మారిన మాలి టీ కొట్టు వద్ద మండలంలోని 25 పంచాయతీల రాజకీయ విశ్లేషణ జరుగుతుంది. ఇద్దరు వ్యక్తుల మధ్య ఒక రాజకీయ ప్రస్తావన వచ్చినప్పుడు సహజంగా వచ్చే ఒకే ఒక మాట నేను ఉదయం మాలి టీ కొట్టు దగ్గర విన్నాను అనటం పరిపాటిగా మారింది అంటే ఆ టీ కొట్టు ఎంత ఫేమస్ ఇట్టే అర్థమవుతుంది. గడచిన ఎంతో కాలం నుంచి మాలి టీ కొట్టు నిర్వాహకులు పగడాల మాల్యాద్రి తన టీ వ్యాపారం ను మాలి టి సామ్రాజ్యంగా మలిచి అక్కడ జరుగుతున్న రాజకీయ విశ్లేషణలో పుర ప్రముఖులతో కలిసి ఆనందంగా పాలుపంచుకుంటూ ఉంటారు. ఇక్కడ కొసమెరుపు ఏమిటంటే తెలుగుదేశం, జనసేన, వైసిపి, బిజెపి నాయకులు ఆహ్లాదకరమైన వాతావరణంలో వాదోపవాదనలు జరగడం కూడా ఇక్కడ పరిపాటి. ఏది ఏమైనా ఎంతో కాలం నుంచి ఒక్క చిన్న వివాదం లేకుండా వందల మందితో వ్యాపారం కొనసాగిస్తూ పట్టణ ప్రజలకు తలలో నాలుకలా ఉంటూ ఒక చిన్న టి కొట్టును టి సామ్రాజ్యంగా మలిచిన పగడాల మల్యాద్రి ని పట్టణ ప్రముఖులు అభినందిస్తున్నారు. ఇక్కడ పలువురు ప్రముఖులు డివి మనోహర్, తడికమళ్ళ సుబ్బారావు, సోమిశెట్టి వేణుగోపాలరావు, దర్శి రాము, మెంటా నరసింహారావు, సోమిశెట్టి వెంకటనారాయణ, చల్ల శివ, గోస్ట్ రామారావు, షేక్ కాజా రహమతుల్లా, ఉప్పలపాటి హరిబాబు, పిడుగు శ్రీనివాసులు, వాయ నేనీ రాఘవ, నీరుకట్టు నాయబ్ రసూల్, సుబ్బరాజు, మధు, చిట్టిబాబు, మంచి కంటి రమేష్ బాబు, నల్లమల అనిల్, కొండేటి రమేష్,ఇంకా పట్టణంలోని పలువురు ప్రజాప్రతినిధులు ఇక్కడ టీ సేవిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో వాదోపవాదనలు చేస్తుంటారు.

## కష్టించడం నీ తత్వం సాధించడం నీ నైజం

- జోహార్ బి ఎం సి. కాకర్ల సురేష్
- డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



**పామూరు, మార్చి 4 (శ్రీచక్ర) :**

పామూరు మాజీ జెడ్పిటిసి, సీనియర్ రాజకీయ నాయకులు కీర్తిశేషులు బొల్లా మాల్యాద్రి చౌదరి ప్రథమ వర్ధంతి వేడుకలు స్థానిక శ్రీ మహాలక్ష్మి మిల్క్ డైరీ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి కాకర్ల సురేష్, కనిగిరి నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాయితీ రాజకీయాలకు, స్వలాభం లేని రాజకీయాలకు, కల్మషం లేని రాజకీయాలకు బొల్లా మాల్యాద్రి చౌదరి పెట్టింది పేరు అని వారన్నారు. నిత్యం పేద ప్రజల అభివృద్ధికై ఆలోచించే ఏకైక నాయకుడు బీఎంసీ అని అన్నారు. అలాంటి నాయకుడు మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలను ఆయన సిద్ధాంతాలను సాధించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## జయహొ బీసీ సభను జయప్రదం చేయాలి: ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం, మార్చి 04 (శ్రీచక్ర) :**

రేపు గుంటూరు జిల్లా నంబూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా జరగబోయే జయహొ బీసీ సభను జయప్రదం చేయాలని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. బీసీ మహాసభకు టీడీపీ అధ్యక్షులు చంద్రబాబు పాల్గొంటున్నందున భారీగా బీసీ సోదరులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని బీసీ సోదరులంతా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## వెలిగొండ ప్రాజెక్టును సందర్శించిన జిల్లా కలెక్టర్,ఎస్పీ,వైసీపీ ఇంచార్జ్





**యర్రగొండపాలెం, మార్చి 04 (శ్రీచక్ర) :**

దోర్నాల మండలంలోని కొత్తూరులో వెలిగొండ ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ దినేశ్ కుమార్, వైసీపీ ఇన్చార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి పలువురు అధికారులు సందర్శించారు. ఈనెల 6న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇక్కడ పర్యటించి వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేయనున్న నేపథ్యంలో ప్రాజెక్టును జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించారు.

## కష్టమైనా నష్టమైన నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడే ఒకే ఒక వ్యక్తి బొల్లా మాల్యాద్రి చౌదరి



- డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కోటపాటి జనార్దన్ రావు, యారవ శ్రీనివాసులు

**పామూరు, మార్చి 04 (శ్రీచక్ర) :**

తను నమ్మిన సిద్ధాంతం కొరకు, పేద ప్రజల అభివృద్ధి కొరకు తను చేసే పోరాటంలో కష్టమైనా సుఖమైన ఒకే విధంగా స్వీకరించే గొప్ప మనసున్న వ్యక్తి బొల్లా మాల్యాద్రి చౌదరి కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త కోటపాటి జనార్దన్ రావు, యువ పారిశ్రామికవేత్త, ట్రబుల్ షూటర్ యారవ శ్రీనివాసులు అన్నారు. పామూరు మాజీ జెడ్పిటిసి బుల్ల మల్యాద్రి చౌదరి ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక శ్రీ మహాలక్ష్మి మిల్క్ డైరీ నందు ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గం లోని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, బి ఎం సి అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ మనసులో ఒకటి పైకి ఒకటి మాట్లాడే విధానం బి ఎం సి కి తెలియదని , న్యాయం ధర్మం ఎటుంటే అటువైపే మాట్లాడడం అతని నైజం అని వారన్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 5000 మందికి పైగా టిడిపి నాయకులు, బిఎంసి అభిమానులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డివి మనోహర్, ఊస మధు, ఇరిగినేని రవీంద్ర, షేక్ కాజా రహమతుల్లా, కోటిరెడ్డి, యారవ సంజీవ ప్రసాద్ రెడ్డి, సయ్యద్ అమీర్ బాబు, ఉప్పలపాటి హరిబాబు, గుర్రం వెంకటేశ్వర్లు, తడికమళ్ళ సుబ్బారావు, సాంబయ్య పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వరుపుల రాజా మొదటి వర్ధంతి వేడుకలు

**ప్రత్తిపాడు, మార్చి 4 (శ్రీచక్ర) :**




దివంగత నేత,స్వర్గీయ వరుపుల రాజా ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి సతీమణి, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వరుపుల సత్యప్రభ రాజా ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడిలో రాజా ఘాట్ వద్ద కుటుంబ సభ్యులతో కలిసి రాజాకి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రత్తిపాడులో రాజా అభిమానులు ఏర్పాటు చేసిన రాజా విగ్రహన్ని మాజీ మంత్రులు నిమ్మకాయల చినరాజప్ప,సుజయ్ కృష్ణ రంగారావు,నాయకులు సానా సతీష్,యనమల కృష్ణుడులతో కలిసి నియోజకవర్గ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా ఆవిష్కరించారు. అనంతరం మెగా వైద్య శిబిరాన్ని సత్య ప్రభ రాజా ప్రారంభించారు. 1000 మంది పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసారు. అలాగే పేదలకు వస్త్రాలు పంపిణీ చేససి 20 వేల మందికి అన్న దానం చేసారు. అనంతరం జరిగిన రాజా సంస్మరణ సభలో పలువురు రాజా సేవలు,రాజాతో వారికి ఉన్న అనుబంధం గుర్తు తెచ్చుకొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు నిమ్మకాయల చినరాజప్ప,సుజయ్ కృష్ణ రంగారావు,నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి,సానా సతీష్,యనమల కృష్ణుడు, తోట నవీన్,వరుపుల తమ్మయ్య బాబు,తుమ్మల బాబు, సుంకర పావని, వత్సవాయి సూర్యనారాయణ,మరియు పెద్ద సంఖ్య లో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ పరీక్షలు చేయించాలి:మండల విద్యాశాఖ అధికారి



**యర్రగొండపాలెం, మార్చి 04 (శ్రీచక్ర) :**

క్రమం తప్పకుండా పిల్లలకు ఫిజియోథెరపీ పరీక్షలు చేయించాలని మండల విద్యాశాఖ అధికారి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం త్రిపురాంతకంలోని విద్యా వనరుల కేంద్రంలో ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించారు. పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఆయన తల్లిదండ్రులతో మాట్లాడి పలు సలహాలు సూచనలు అందించారు. వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గర్నెపూడి వినయ్ కుమార్‌కి ఘన సన్మానం



**యర్రగొండపాలెం, మార్చి 04 (శ్రీచక్ర) :**

ప్రకాశం జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధిగా గర్నెపూడి వినయ్ కుమార్ ను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ప్రకటించారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చేదురి సుబ్బయ్య, ప్రకాశం జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి గర్నెపూడి వినయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కొర్రపోలు చక్రపాల్, చేదూరి భరత్, చిరదల కోటి, చిరదల మహేష్,కొర్రపోలు లక్ష్మణ్, పూర్ణకంటి సీయోను రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కమీషన్ కోసం కక్కుర్తి





- అటవీశాఖ టింబర్ డిపో ఎదుట లారీ ఓనర్లు ధర్నా
- కలప తోలుతున్న వాహనాలను నిలిపివేసిన లారీ ఓనర్లు

**చింతూరు,మార్చి4(శ్రీచక్ర):**

చింతూరులోని అటవీశాఖ టింబర్ డిపోలో పలువురు ఏజెంట్లు కమిషన్ కోసం కక్కుర్తి పడుతూ తమ కడుపుల పై కొడుతున్నారని లారీ ఓనర్లు ఆరోపిస్తూ టింబర్ డిపో ఎదుట సోమవారం ధర్నాకు దిగారు.లారీ ఓనర్లు చేస్తున్న ఈ ధర్నాకు బిజెపి మండల అధ్యక్షుడు రమణారెడ్డి(చిట్టిబాబు) మద్దతుగా నిలిచారు.గత దశాబ్దాల కాలంగా టింబర్ డిపోలోని కలపను చింతూరు లారీ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తోలకాలు జరిగేవి అని లారీ ఓనర్లు చెబుతున్నారు.ఈ మధ్యకాలంలో టింబర్ డిపో లోని కొంతమంది ఏజెంట్లు బయట ప్రదేశాలకు చెందిన వాహనాల యజమానులతో కమిషన్ మాట్లాడుకుని,ఆ వాహనాల ద్వారా డిపోలోని కలపను తరలిస్తున్నారని ఆరోపిస్తున్నారు.ఎన్నో సంవత్సరాలుగా తోలకాలు జరుపుతున్న తమని కాదని బయట వాహనాలకు తోలకాలు ఇవ్వడం ఏంటని లారీ ఓనర్లు ప్రశ్నిస్తున్నారు.కమిషన్ కోసం ఏజెంట్లు కక్కుర్తి పడుతూ తమ కడుపులపై తన్ని డబ్బులు సంపాదించుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. అటవీశాఖ అధికారులు స్పందించి తమకు జరుగుతున్న అన్యాయాన్ని పరిష్కరించాలని లారీ ఓనర్లు కోరుతున్నారు.డిపోలోని కలపను సోమవారం బయట వాహనాలు తీసుకువెళ్తుండగా ఆ వాహనాన్ని లారీ ఓనర్లు నిలిపివేయడం జరిగింది.బయట వాహనాలు డిపోలోని కలప తోలకాలకు వస్తే నిలిపి వేయడం జరుగుతుందని లారీ ఓనర్లు చెబుతున్నారు.

**తోలకాల విషయంలో మా ప్రమేయం ఏమీ ఉండదు: అటవీశాఖ డిపో రేంజర్ బి.బాల కొండలరావు**

డిపోలోని కలపను దక్కించుకున్న వ్యక్తి అతని ఇష్ట ప్రకారం ఏ వాహనం ద్వారా అయినా కలపను తోలుకోవచ్చని అటవీశాఖ డిపో రేంజర్ బి.బాల కొండలరావు తెలిపారు.లారీ ఓనర్ల ధర్నా పై రేంజర్ కొండలరావు తో శ్రీచక్ర మాట్లాడటం జరిగింది.కలవను దక్కించుకున్న వ్యక్తి ఇష్ట ప్రకారం ఏ వాహానంలోనైనా తోలుకెళ్లవచ్చని, ఫలాన వాహనం పెట్టుకోమని మాకు చెప్పే అర్హత లేదని అన్నారు.కలవ కొనుగోలు చేసుకున్న



వ్యక్తి ఏ వాహనం తెచ్చుకుంటే ఆ వాహనానికి డిపో తరపున పర్మిషన్ లెటర్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.అంతేగాని తోలకాల విషయాల పై తాము ఎటువంటి జోక్యం చేసుకోబోమని అన్నారు. బయట వాహనాల తోలకాల పై ఎటువంటి సమస్య ఉన్న లారీ యూనియన్ల ఆధ్వర్యంలో పరిష్కరించుకోవాలని రేంజర్ కొండలరావు సూచించారు.

## సిరిపురంల నేత్రపర్వంగా షిర్డీ సాయిబాబా వార్షికోత్సవవేడుకలు!





- చిక్కల సోదరుల ఆధ్వర్యంలో పలు ఆద్యాత్మిక కార్యక్రమాలు
- వివిద గ్రామానుండి బారీగా పోటెత్తినభక్తులు
- ఆరు వేలమందికిఅన్నదాన సమారాదన

**రామచంద్రపురం, మార్చి 4(శ్రీచక్ర) :**

కరప మండలం సిరిపురం గ్రామంలో షిర్డీ సాయిబాబా ఆలయ నిర్మాణ 23వ వార్షికోత్సవ వేడుకలు వేలాది మంది భక్తుల నడుమ నేత్రపర్వంగా జరిగాయి. ఈమేరకు సోమవారం సిరపురం గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలను తమ పూర్వీకుల నుండి వారసత్వంగా పుణికి పుచ్చుకున్న మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు సోదరుని తనయులు చిక్కాల దొరబాబు, చిక్కాల సుబ్రహ్మణ్యం లు ఆధ్వర్యంలో ఘనంగా షిర్డీ సాయిబాబా మందిర వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. కాకినాడ జిల్లా కరప మండలం సిరిపురం గ్రామంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు ఆశీస్సులతో ఆయన సోదరుని తనయులు దొరబాబు,సుబ్రహ్మణ్యం లు 1999వ,సంవత్సరంలో షిర్డీ సాయిబాబా మందిరం నిర్మించారు. నాటి నుండి ప్రతీ యేటా మార్చి 4వ, తేదీన ఆలయ వార్షికోత్సవ కార్యక్రమం క్రమం తప్పకుండా నిర్వహిస్తారు.ఆక్రమంలో సోమవారం గ్రామంలో కార్యక్రమంలో బాగంగా ఊరేగింపు,సత్య వ్రతాలు,అభిషేకాలు, చందనోత్సవం,కాగడా హారతి, వంటి విశేష పూజలు వేద పండితుల మంత్రోచ్చరణాలతో మధ్య వందలాది భక్తులు సమక్షంలో నిర్వహించారు. దీంతో చిక్కాల సోదరులు తన దాతృత్వాన్ని చాటుకుంటున్నారు.ఈ ఆత్యాత్మిక కార్యక్రమంలో సిరిపురం గ్రామస్థులు స్వామి వారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన అన్నసమారాదన లో సిరిపురం దాని పరిసర గ్రామాలైన వెల్ల, కందుల పాలెం,కాపవరం, ఉండూరు తదితర గ్రామాల నుండి మహిళల తో సహ వేలాదిగా భక్తులు తరలి వచ్చి అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి చిక్కాల రామచంద్ర రావు,చిక్కాల ఆదినారాయణ, రామచంద్రపురం మాజీ వైస్ చైర్మన్ కనకాల వెంకటేశ్వర రావు ,వివిధ ప్రాంతాలనుండి తరలివచ్చిన వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## సొంతింటి కల సాకారం చేయడమే జగనన్న లక్ష్యం!

- రాజ్యసభ సభ్యులు సుభాష్ చంద్ర బోస్.
- కాజులూరులో1434 మందికి ఇంటి స్థలాల హక్కు పత్రాలు పంపిణీ.

**కాజులూరు, మార్చి4(శ్రీచక్ర) :**

పేదల సొంతింటి కల సాకారమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి కృషి చేస్తున్నారని రాజ్యసభ సభ్యులు పిల్లి సుబాష్ చంద్రబోస్ అన్నారు. ఈమేరకు సోమవారం 'నవరత్నాలు 'పేదలందరికి ఇల్లు' కార్యక్రమంలో భాగంగా కాజులూరులో 1వెయ్యి 434 మంది లబ్ధిదారులకు ఇంటి స్థల హక్కు పత్రాలను ఎంపి భోస్ చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాత భారతి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మనిషికి కనీస అవసరాలైన కట్టుకోవటానికి బట్ట, తినటానికి తిండి, ఉండటానికి ఇళ్ళు, ఆరోగ్య భద్రత రాష్ట్రంలో ప్రతీ పేదవాడు కలిగి ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఉద్దేశ్యమన్నారు. ప్రజా సంకల్పపాదయాత్ర ద్వారా పేదల కష్టాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి వారిని ఆదుకునేందుకు నవరత్నాలు పేరుతో పథకాలు రూపొందించారని ఇందులో భాగంగానే గూడులేని ప్రతీ పేదవాడికి ఇళ్ళ స్థలం అందించటానికి చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి



చెయ్యని విదంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం అములు చేసి పేదలకు బాసటగా నిలిచింద న్నారు. ఇలాంటి బహుత్తర పథకాలతో ప్రజామన్ననలు పొందిన జగనన్నను ఎదుర్కొనలేక ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై మూకుమ్మడి దాడికి ప్రయత్నిస్తున్నాయని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికలలో ఓటు అనే ప్రజా ఆయుదం ద్వారా ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వనుం వెంకటసుబ్బారావు, వైస్ ఎంపీపీ పెదిరెడ్డి వెంకటరమణ, గ్రామ సర్పంచ్ దండంగి సరోజినిచిన్నారావు, పార్టీ నాయకులు యాళ్ళ సత్తిబాబు, కాదా నాగరాజు, పలు గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## డాక్టర్ జి.వి.వి.రావు యంగ్ ఇంజినీర్ డ్రీమర్ అవార్డ్స్ - 2023లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు





**భీమవరం, మార్చి 4 (శ్రీచక్ర) :**

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన డాక్టర్ జి.వి.వి.రావు యంగ్ ఇంజినీర్ డ్రీమర్ అవార్డ్స్- 2023 నందు పేపర్ ప్రెజెంటేషనలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు మొదటి బహుమతి యాభైవేల రూపాయలు మరియు ద్వితీయ బహుమతి ముప్పైవేల రూపాయలు నగదు బహుమతిని విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సివిల్ విద్యార్థులు సాధించారని విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మంగం వేణు సోమవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ జి.వి.వి.రావు యంగ్ ఇంజినీర్ డ్రీమర్ అవార్డ్స్ %--% 2023 లో దేశవ్యాప్తంగా మొత్తం 70 టీమ్స్ పాల్గొన్నాయి అని, ఫైనల్స్కు 6 టీమ్స్ అర్హత సాధించాయి అని, అందులో తమ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన విద్యార్థులు "యూటిలిజషన్ అఫ్ వేస్ట్ మెటీరియల్స్ ఫర్ ప్రీకాస్ట్ బిల్డింగ్ కంపోనెంట్స్" అనే అంశంకు మొదటి బహుమతిగా యాభైవేల రూపాయలు మరియు "ట్రాన్సఫార్మింగ్ ప్లాస్టిక్ వేస్ట్ ఇన్ టు ఫ్యూయల్ అండ్ పవర్ బ్లాక్స్" అనే అంశంకు ద్వితీయ బహుమతిగా ముప్పైవేల రూపాయల నగదు బహుమతులు గెలుపొందారని పేర్కొన్నారు. ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులు షేక్ మస్తాన్ వలీ, యూ.జాహ్నవి, ఎ.మౌనిక, సి.హెచ్. సాయి కిరణ్, ఫ్యాకల్టీ మెంటార్ షేక్ సుభాన్ అలీషా మరియు ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థులు బి. అజయ్, బి.శ్రీనాథ్, బి. ఈశ్వర్, ఎన్. భవజ్ఞ, ఎం .మేఘన, ఫ్యాకల్టీ మెంటార్ బి. డీ. వి. ప్రసాద్ లను ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మంగం వేణు, డైరెక్టర్ డాక్టర్ దశిక సూర్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీ లక్ష్మి, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ వి. వి. వి. యస్.శర్మ, కాలేజి బృందం అభినందించారు.

## నేడు నాగులాపలి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

**పిఠాపురం/యు. కొత్తపల్లి,, మార్చి 4 (శ్రీ చక్ర) :**

కాకినాడ జిల్లా, యు. కొత్తపల్లి మండలం, నాగులాపల్లి గ్రామంలో, నేడు అనగా మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు నాగులాపల్లి సర్పంచ్ వడిశెట్టి గౌరీ రాజేశ్వరి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కాకినాడ పార్లమెంటు సభ్యురాలు మరియు ప్రస్తుత పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ అయినటువంటి వంగా గీతా విశ్వనాథ్ నాయకత్వంలో నాగులాపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం జరుగుతుందని, కావున నేడు మధ్యాహ్నం 2.30 గంటలకు సర్పంచ్ వడిశెట్టి గౌరీ రాజేశ్వరి నారాయణ రెడ్డి ఇంటి దగ్గర నుండి ఈ గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం ప్రారంభం అవుతుందని, కావున గ్రామ ప్రజలు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అలాగే వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, వివిధ ప్రభుత్వ ఉద్యోగులు, నేడు మధ్యాహ్నం 2.30 గంటలకల్లా సర్పంచ్ ఇంటికి వచ్చి, ఈ కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ పాల్గొని, విజయవంతం చేయాలని, సర్పంచ్ వడిశెట్టి గౌరీ రాజేశ్వరి నారాయణరెడ్డి కోరారు.

## డబ్బుకోసం దారుణ హత్య

**విశాఖపట్టణం,మార్చి4(శ్రీచక్ర) :**

ఫోటోషూట్ కోసం ఫోటోగ్రాఫర్ని పిలిచి చంపేసి 10లక్షల విలువ చేసే కెమెరాను దొంగలించిన ఘటన వైజాగ్లో చోటు చేసుకుంది. పెళ్లిళ్లు, ఇతర ఫంక్షన్లకు ఫోటోలు తీసి జీవనం సాగిస్తున్న 23ఏళ్ళ సాయి పవన్ కళ్యాణ్ అనే యువకుడిని ఫోటో షూట్కి రమ్మని షణ్ముఖ్ అనే వ్యక్తి పిలిచాడు. వైజాగ్ నుండి రాజమండ్రికి చేరుకున్న పవన్ కళ్యాణ్ను తన స్నేహితులతో కలిసి రిసీవ్ చేసుకొని ముందుగా ప్లాన్ చేసినట్టుగా మర్డర్ చేసి కెమెరా సహా ఇతర సామాగ్రిని దోచుకున్నారు. ఫిబ్రవరి 29న పవన్ కళ్యాణ్ కనిపించట్లేదంటూ పోలీసులకు కంప్లైంట్ ఇచ్చారు పవన్ కళ్యాణ్ తల్లిదండ్రులు. కంప్లైంట్ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు, కోనసీమ జిల్లా మూలస్థానం వద్ద పవన్ కళ్యాణ్ మృతదేహాన్ని గుర్తించారు. ఫిబ్రవరి 26న ఈ హత్య జరిగినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో మొదటి ముద్దాయి షణ్ముఖ్, అతని స్నేహితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు కెమెరా కోసమే ఈ హత్య చేశారని నిర్ధారించారు. కాల్ డేటా ఆధారంగా ఈ కేసును ఛేదించామని, పవన్ కళ్యాణ్ వద్ద ఉన్న 10లక్షల విలువ చేసే కెమెరా కోసం తన స్నేహితులతో కలిసి ఈ హత్యకు పాల్పడ్డట్టు షణ్ముఖ్ ఒప్పుకున్నాడని పోలీసులు తెలిపారు. డబ్బు కోసం నేటి యువత ఎంతకైనా దిగజారుతుందని ఈ సంఘటన మరోసారి నిరూపించింది. డబ్బు యావలో యువత పక్కదారి పట్టాలకుండా, ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా ఉండేలా తల్లితండ్రుల నుండి పోలీసుల వరకు అందరు బాధ్యత వహించాలి.

# వేమిరెడ్డి, కాకర్ల సురేష్‌పై వ్యక్తిగత విమర్శలు సరికాదు

- మేకపాటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు

**ఉదయగిరి/వరికుంటపాడు మార్చి 4 (శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం నాడు బెంగళూరులో మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దలు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాకర్ల సురేష్ ను చేసినటువంటి విమర్శలను తీవ్రంగా ఖండించారు. ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. మాజీ సొసైటీ అధ్యక్షులు కామేపల్లి వెంకటరత్నం, మాజీ జెడ్పిటిసి బోగినేని శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ నాయకులు బాల గురువారెడ్డి, ఎంపీటీసీ దేవన బోయిన మధు మాట్లాడుతూ నెల్లూరు జిల్లా పెద్దలు విపిఆర్ ఫౌండేషన్ అధినేత రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాజకీయాలకు రాకముందు నుంచి జిల్లాలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ముఖ్యంగా ఉదయగిరి మెట్ల ప్రాంతంలో ఫ్లోరైడ్ ప్రభావితం ప్రాంతం అవడంతో అనేక గ్రామాల్లో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి నీళ్లు అందించడం జరుగుతుందని గుర్తు చేశారు. అంతేకాకుండా జిల్లాలో ఎంతోమంది నిరుపేద పిల్లలకు తన ట్రస్ట్ ద్వారా చదివించడం జరుగుతుందని అన్నారు. అటువంటి ఉన్నత విలువలు కలిగిన వ్యక్తిని స్థాయి మరిచి ఆయనపై అలాగే ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ను స్థానికుడు కాదని ఎన్నారై అని అనడం సబబు కాదని తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం వ్యక్తిగత దూషణలు చేయకూడదని ఉన్న నేపథ్యంలో ఇలా ఇరువురు నేతలపై వ్యక్తిగత విమర్శలు చేయడం రాజకీయాల్లో తగదని గుర్తు చేశారు. నిన్న మొన్నటి వరకు పెద్దలు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉత్తమడు సేవా గుణం కలిగిన వారు అటువంటి వ్యక్తి దొరకటం జిల్లాకు ఎంతో అదృష్టమని మాట్లాడిన మీరే పార్టీ మారడంతో ఇటువంటి చౌకబార మాటలు మాట్లాడటం సబబు కాదని అన్నారు. ప్రస్తుతం వైసీపీ సమన్వయకర్తగా ఎమ్మెల్యే అభ్యర్థిగా మిమ్మల్ని నియమించడంతో ప్రస్తుతం మీరు ఉదయగిరి నియోజకవర్గంలో ఉన్నారని లేకపోతే మీరు ఇక్కడ ఉండేవారు కాదని గతంలో ఎప్పుడు మీరు ఇక్కడ ఉన్న సందర్భాలు లేవని అలాగే నియోజకవర్గంలో మీరు ఎటువంటి సేవలు చేసిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. అటువంటి మీరు రాజ్యసభ సభ్యులు పెద్దలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ గత రెండేళ్లుగా నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ నియోజకవర్గ ప్రజలు మన్నలు పొందుతున్నారని అటువంటి నేతలను విమర్శించే స్థాయి మీది కాదని ఈ సభ ముఖ్యంగా తీవ్రంగా ఖండించారు. రాజకీయాల్లో నియోజకవర్గ ప్రజలకు మీరేం చేయదలుచుకున్నారు తెలియజేయాలి తద్వారా ఓటర్లను తమ వైపు తిప్పుకోవాలి కానీ ఇలా వ్యక్తిగత విమర్శలు చేసి ప్రజల్లో చులకన అవటం మంచిది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగవరపు పుల్లయ్య, కాలే రమేష్, ఏనుగు వెంకటేశ్వర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి తదితర మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# తెలుగుదేశం పార్టీలోకి చేరికలు


- ఆహ్వానించిన నియోజకవర్గ ఉమ్మడి తెలుగుదేశం జనసేన అభ్యర్థి కాకర్ల సురేష్
- పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన కాకర్ల సురేష్


**ఉదయగిరి/వరికుంటపాడు, మార్చి 4 (శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండలంలోని తిమ్మారెడ్డిపల్లి సెంటర్లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో పలువురు స్థానిక వైసిపి టిడిపిలో చేరడం జరిగింది. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ వారందరికీ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం స్థానిక గ్రామ నాయకులు గొల్ల వెంగళరావు, దమ్ము పెద్దయ్య మరియు గ్రామ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అతి కొద్ది సమయమే ఉన్నందున ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు ఏకమై కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గంలోనూ మరియు రాష్ట్రంలోనూ మళ్లీ తిరిగి తెలుగుదేశం ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అంతేకాకుండా రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ను చేసుకోవాలని అందుకోసం ప్రతి ఒక్కరు తమ సహాయ సహకారాలు తనకు అందించాలని కోరారు. నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా తన దృష్టికి తీసుకురావచ్చని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించారు. రాష్ట్రంలో వైసిపి పాలనలో అరాచకం పరాకాష్టకు చేరిందని అందువలన నియోజకవర్గంలోనూ మరియు రాష్ట్రంలోనూ వైసీపీని తరిమికొట్టాల్సిన అవసరం ఉందని ముఖ్యంగా ఉదయగిరి నియోజకవర్గంలో వివిధ మండలాలలో తెలుగుదేశం పార్టీ నాయకుల పై కార్యకర్తలపై అక్రమ కేసులు బనయించడం, వైసీపీ నాయకులు భూకబ్జాలకు పాల్పడడం, ఇసుక మాఫియా గ్రావెల్ మాఫియా పలుకురాయి మాఫియా ఇలా ఏ ఒక్కటి వదిలి పెట్టకుండా వైసీపీ నాయకుల అరాచకాలు దోపిడీలు దౌర్జన్యాలు పరాకాష్టకు చేరాయని అందువలన తెలుగుదేశం పార్టీ గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు మండల స్థాయి నాయకులు అందరూ ఏకమై ప్రజల్లోకి విస్తృతంగా సూపర్ సిక్స్ పథకాలను తీసుకొని వెళ్లి ప్రజలు మద్దతు కూడగట్టి మండలంలో తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా కృషి చేయాలని తద్వారా నియోజకవర్గంలోనూ రాష్ట్రంలోనూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాదాల రామచంద్రయ్య (ఎంపీటీసీ) జి రాయుడు, వెంగమా నాయుడు, తదితర మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాజీ జడ్పీటీసీ బీఎంసీ ప్రథమ వర్ధంతి





- కష్టించడం ఆయన తత్వం ఏదైనా సాధించడం ఆయన నైజం.. జోహార్ బీఎంసీ
- పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ అభ్యర్థి కాకర్ల సురేష్

**ఉదయగిరి/పామూరు, మార్చి 4 (శ్రీచక్ర) :**

పామూరు మాజీ జెడ్పిటిసి, సీనియర్ రాజకీయ నాయకులు కీర్తిశేషులు బొల్లా మాల్యాద్రి చౌదరి ప్రథమ వర్ధంతి వేడుకలు స్థానిక శ్రీ మహాలక్ష్మి మిల్క్ డైరీ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి కాకర్ల సురేష్, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి కాకర్ల సురేష్ మాట్లాడుతూ నిజాయితీ రాజకీయాలకు, స్వలాభం లేని రాజకీయాలకు, కల్మషం లేని రాజకీయాలకు, ఎప్పుడు సేవా దృక్పథం కలిగిన రాజకీయం చేసినటువంటి వ్యక్తి పామూరు మాజీ జెడ్పిటిసి బొల్లా మాల్యాద్రి చౌదరి అని కొనియాడారు.నిత్యం పేద ప్రజల అభివృద్ధికై ఆలోచించే ఏకైక నాయకుడు, కనిగిరి ఉదయగిరి నియోజకవర్గం వివిధ మండలాల్లో అనేకమంది పేద బడుగు బలహీన వర్గాలకు మైనారిటీలకు అనేకమందికి సేవ చేసినటువంటి నాయకులు, అలాగే ఎన్నో స్వచ్ఛంద సేవా సంస్థలకు తన వంతు సహాయ సహకారాలు అందించి నిత్యం ప్రజలతో మమేకమై ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా కృషి చేసినటువంటి మహోన్నత వ్యక్తి బీఎంసీ అని అన్నారు. అలాంటి నాయకుడు మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలను ఆయన సిద్ధాంతాలను సాధించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, మాజీ మండల కన్వీనర్ వెంకయ్య, బ్రహ్మయ్య, మాజీ మండల ప్రధాన కార్యదర్శి షేక్ మాలకొండ రాయుడు, దుత్తలూరు మాజీ జెడ్పిటిసి పి సుబ్బరాయుడు, ఉమామహేశ్వరరావు, జి రాయుడు, పొద మాధవరావు, వేమూరి మధు, మద్దినేని తిరుపాలు, మారినేని రామకృష్ణ, సంధి రెడ్డి అశోక్, వివేకానంద, రాయవరపు రంగారావు, కె.వి.ఆర్ బ్రదర్స్ , కాకర్ల మహేష్, మాదాల రామచంద్ర(ఎంపీటీసీ) పావులూరి లక్ష్మీనారాయణ,పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి బంగారం ఎస్బీఐలో డిపాజిట్




**ద్వారకాతిరుమల, మార్చి4 (శ్రీచక్ర) :**

చిన్న వెంకన్నకు హుండీలు, కానుకల ద్వారా వచ్చిన బంగారాన్ని దేవస్థానం అధికారులు గోల్డ్ బాండ్ స్కీమ్ కింద విజయవాడలోని స్టేటా బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సోమవారం డిపాజిట్ చేశారు. ఆలయ స్ట్రాంగ్ రూమ్లో భద్రపరచిన బంగారాన్ని దేవస్థానం ఈఓ వేంద్ర త్రినాధరావు, దేవాదాయశాఖ మల్టీజోన్-1 రాజమండ్రి ప్రాంతీయ ఇన్చార్జి సంయుక్త కమీషనర్ విజయరాజు, జ్యూయలరీ వెరిఫికేషన్ అధికారి దుర్గాభవాని తదితరుల సమక్షంలో బయటకు తీసి, తూకం వేశారు. అనంతరం 6 కేజీల 10 గ్రాముల బంగారాన్ని ఒక ట్రంకు పెట్టెలో పెట్టి, సీలు వేశారు. ఆ తర్వాత గోల్డ్ బాండ్ స్కీమ్ కింద ఎస్బీఐ (విజయవాడ) అధికారులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డీఈఓ బాబురావు, ఏఈఓలు మెట్టపల్లి దుర్గారావు, ఎంఎస్ఎల్ శ్రీనివాస్, పి.నటరాజారావు, సూపరింటిండెంట్లు పద్మావతి, రమణరాజు, డీవీఎన్ రాజు తదితరులున్నారు.



# కంచి తగలబెట్టిన వారిపై చర్యలు తప్పవు : ఎస్ఐ



**బాలాయపల్లి, మార్చి4(శ్రీచక్ర) :**

మండలంలోని కడుగుంట గ్రామంలో వప్పుతోట్టి అంకయ్య,కందిపాటి లక్ష్మి,అంకయ్యలకు సంబంధించిన వ్యవసాయ పోలంకు ఉన్న కంచి తగలబెట్టిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై మహబూబ్ సుభాన్ అన్నారు. సర్వే నెంబరు 174/69 ఏలో 2 ఎకరాల10 సెంట్లు, 174/70ఏలో 2 ఎక రాలు, 174/70బి లో 2 ఎకరాల భూమికి సంబం ధించి కట్టవను అదే గ్రామానికి చెందిన వప్పుతోట్టి. సు నీల్,వప్పుతోట్టి.శ్రీనివాసులు,పామల.తిరుపాలు, విరేపల్లి. సుధాకర్,వీరేపల్లి. వెంకటకృష్ణయ్య, వప్పుతోట్టి వెంకటయ్య, పామల శ్రీనువాసులు, మోచర్ల పోలయ్య, వప్పుతోట్టి వెంకటయ్యలు, ముళ్ళకంప కట్టవనుతగల బెట్టారని పిర్యాదు మేరకు సంఘటన స్థలం పరిశీలించామన్నారు.ఆ భూమికి సంబంధించి పట్టాదారు పాసు పుస్తకాలు ఇక నేటికి ఆన్ లైన్ లో వన్ బాలు వస్తున్నాయని తెలిపారు.కట్టువ తగలబెట్టిన వారిపై కేసునమోదు చేస్తామన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో స్థానిక ఎస్సై మహబూబ్ సుభాని దర్యాప్తు చేసి కేసు నమోదు చేస్తామన్నారు.

# ప్రకృతి వ్యసాయ ఉత్పత్తుల స్టాల్ ప్రారంభించిన గోపి నాయక్

**గూడూరు, మార్చి4(శ్రీచక్ర) :**



గూడూరు మండలం లోని స్పందన కార్యక్రమం లో ప్రకృతి వ్యసాయ పద్ధతిలో పండించిన ఉత్పత్తుల స్టాల్ ను సహాయ వ్యవసాయ సంచాలకులు,గూడూరు బి.గోపి నాయక్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం లో ఎటువంటి పురుగుల మందులు వాడకుండా ప్రకృతిలో దొరికే ఆకుల కాషాయలతోనే పండించిన ఆహార ఉత్పత్తులను ఈ స్టాల్ లో ఏర్పాటు చేసియడం జరిగిందని వివరించారు. ఈ స్టాల్ లో ఆకు కూరలు కూర గాయాలు, దుంపజాతి, తీగజాతి, పండ్లు అందుబాటులో ఉంచుతామణి వివారుంచారు. స్పందన కార్యక్రమం కు వచ్చిన వారు అందరూ ఈ ప్రకృతి వ్యసాయ పద్ధతిలో పండించిన ఉత్పత్తులను వినియోగించడం వల్ల వారి వారిలో పోషక విలువలు పెరిగి ఆరోగ్యంగా ఉంటారని తెలియచేసారు. ఈ ఉత్పత్తులు సరాసమైనా ధరలకే అందరికి అందుబాటూలో ఉంచుతామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల వ్యవసాయ అధికారి రమేష్ %ఆ% ఏపీఎం .బుజ్జమ్మ , జిల్లా మార్కెటింగ్ యన్. ఫ్ . ఏ.మధు ,యన్.ఫ్ యం.టి తిరుమల చిల్లకూరు మండలం ఇంచార్జి లు కృష్ణయ్య, యస్.పెంచలయ్య ఎల్ 1పెంచలయ్య ఎల్ 3లు రైతులు మహిళా రైతులు హాజరు కావడం జరిగింది.


# ఆంధ్రప్రదేశ కోసమే టీడీపీ-జనసేన పొత్తు














- అభివృద్ధి ఏదో..దోపిడీ ఏదో గుర్తించండి
- కియాను తెచ్చి 12 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం
- జగన్ పాలనలో అంతా విధ్వంసమే
- వలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తాం
- పెనుకొండ సభలో చంద్రబాబు వెల్లడి

పెనుకొండ, మార్చి4(శ్రీచక్ర) :

స్వార్థం కోసం తెదేపా-జనసేన కలవలేదని.. ఆంధ్రప్రదేశ్‌ను రక్షించు కునేందుకే కలిశాయని తెలుగుదేశం అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. పెనుకొండలో నిర్వహించిన ' రా.. కదలిరా' సభలో ఆయన మాట్లాడారు. ఏది అభివృద్ధో..?ఏది దోపిడీనో.. గుర్తించి వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటేయాలని పిలుపునిచ్చారు. సాగునీరు ఇస్తే చాలు.. రాయలసీమ రైతులు బంగారం పండిస్తారు. అనంతపురం జిల్లా అంటే నాకు ఎంతో ఇష్టం. అత్యంత తక్కువ వర్షపాతం ఉన్నది ఇక్కడే. కరవు జిల్లాను సస్యశ్యామలం చేయాలని తెదేపా హయాంలో సంకల్పించాం. కియా పరిశ్రమ తెచ్చి వేలమందికి ఉపాధి కల్పించాం. గొల్లపల్లి రిజర్వాయర్‌ను 18 నెలల్లో పూర్తి చేశాం. కియాలో ఇప్పటివరకు 12 లక్షల కార్లు తయారయ్యాయి. దీని వల్ల ప్రత్యక్ష, పరోక్షంగా 50 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. అనంతపురం జిల్లాలో బిందు, తుంపర సేద్యం మరింత పెరగాలి. 2014లో ఈ ప్రాంతం ఎలా ఉంది.. ఇప్పుడెలా ఉంది? మేం అధికారంలో ఉంటే సాగునీరు, పెట్టుబడులు, ఉపాధి పెరిగేవి. అహంకారంతో రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వ్యక్తిని ఇంటికి పంపాలి. స్కీమ్‌ల్లో కూడా స్కామ్‌లు చేసే వ్యక్తి జగన్.. రాయలసీమకు తెచ్చిన పెట్టుబడులు ఏమిటో జగన్ చెప్పాలి. ఈ ఐదేళ్లలో ఏదైనా ప్రాజెక్టు నిర్మించారా? రాయలసీమకు ఏ పార్టీ మేలు చేసిందో ప్రజలు గ్రహించాలి. అభివృద్ధిలో మా పార్టీతో పోల్చుకోవద్దని జగన్‌ను కోరుతున్నాం. వివేకా హత్య కేసులో అనేక పిల్లిమొగ్గలు వేసింది ఎవరు? జాకీ పరిశ్రమ వెళ్లిపోవడానికి కారకులెవని అన్నారు. ధర్మవరాన్ని పీడిస్తున్న కేటుగాడు కేతిరెడ్డి. ఎర్రగుట్టను మింగేసిన వ్యక్తి ఆయన. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి దందాలు, దౌర్జన్యాలు పెరిగాయి. తోపుదుర్తి లెక్కలన్నీ నా వద్ద ఉన్నాయి. అకౌంట్స్ సెటిల్ చేస్తా. మా కార్యకర్తలను వేధించిన వారిపై చర్యలు తప్పవు. ఈ ఐదేళ్లలో ఒక్కరికైనా ఉద్యోగం వచ్చిందా? నేనిచ్చింది ఐటీ ఉద్యోగాలు.. జగన్ ఇచ్చింది వాలంటీర్ ఉద్యోగాలు. తెదేపా - జనసేన అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా వాలంటీర్ వ్యవస్థ ఉంటుంది. ఎవరి ఉద్యోగం తీసేయం. వాలంటీర్లకు మంచి భవిష్యత్తు ఉంటుంది.. మీకు న్యాయం చేస్తాం. వారిని వైకాపా కోసం పనిచేయవద్దని కోరుతున్నా'అని చంద్రబాబు అన్నారు. వైసీపీ ప్రభుత్వం తెచ్చిన వలంటీర్ వ్యవస్థపై టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'మేం అధికారంలోకి వస్తే వలంటీర్లను తీసేయం.. ఎవరి ఉద్యోగం తొలగించం. అసలు ఆ ఆలోచనే చేయం. వారికి కచ్చితంగా న్యాయం చేస్తాం. మళ్లీ చెబుతున్నా.. తప్పకుండా వలంటీర్ల వ్యవస్థను కంటిన్యూ చేస్తాం. వలంటీర్లకు మంచి భవిష్యత్ ఉంటుంది. వలంటీర్లు ఎవరూ వైసీపీ కోసం పనిచేయవద్దు..' అని వలంటీర్లకు చంద్రబాబు అభయం ఇస్తూ.. ఒకింత శుభవార్తే చెప్పారు. అంతేకాదు.. టీడీపీ హయాంలో ఎన్నో ఐఐటీ ఉద్యోగాలు ఇస్తే వైసీపీ అధికారంలోకి వచ్చాక కేవలం వలంటీర్ ఉద్యోగాలు ఇచ్చిందని బాబు విమర్శలు గుప్పించారు. బాబు కామెంట్స్‌తో వలంటీర్లలో ఆందోళన.. భయం తొలగినట్లయ్యింది. వాస్తవానికి వలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామని చంద్రబాబు చెప్పడం ఇదేం మొదటిసారి కాదు. అయితే వైసీపీ మాత్రం వలంటీర్లలో లేనిపోని అనుమానాలు నూరిపోస్తుండటంతో వారిలో భయం మొదలైంది. టీడీపీ గెలిస్తే.. వలంటీర్ల వ్యవస్థ, సంక్షేమ పథకాలు ఇలా ఏవీ రావన్నట్లుగా ఇటీవల కాలంలో పదేపదే వైసీపీ నేతలు ప్రచారం చేస్తున్నారు. దీంతో మరోసారి చంద్రబాబు పెనుకొండ సభావేదికగా కుండబద్దలు కొట్టారు. సో.. వలంటీర్లకు నిజంగా ఇది తియ్యటి శుభవార్తే అని చెప్పుకోవచ్చు. ఇక టీడీపీ మిత్రపక్షమైన జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా పలుమార్లు వలంటీర్లను కొనసాగిస్తామని.. ఎవరి పొట్టకొట్టమని మాటిచ్చిన విషయం అందరికీ తెలిసిందే. సో.. టీడీపీ-జనసేన గెలిస్తే ఇదే వలంటీర్ వ్యవస్థ ఉంటుందన్న మాట. అటు చంద్రబాబు.. ఇటు పవన్ కల్యాణ్ ఇద్దరూ అభయం ఇచ్చారు గనుక.. వలంటీర్లకు ఇక భయమే అక్కర్లేదు.

## వైకాపాలోకి భారీగా చేరికలు

- గజగన్ సమక్షంలో ఆళ్లగడ్డ బిజెపి నేతల చేరిక

అమరావతి,మార్చి4(శ్రీచక్ర):

ఏపీలో ఎన్నికల వేళ.. అభివృద్ధి మంత్రం వైపు పలు పార్టీ నేతలు ఆకర్షితులవుతున్నారు. గత కొన్నాళు ్లగా ప్రతిపక్షాలకు షాక్ తగిలేలా.. వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు కనిపిస్తున్నాయి. క్షేత్రస్థాయి కేడర్ మొదలు.. మాజీ మంత్రులు, కీలక నేతల దాకా అధికార పార్టీ కండువా కప్పుకుంటున్నారు. ఈక్రమంలో తాజాగా.. ఆళ్లగడ్డ బీజేపీ ఇంఛార్జి భూమా కిషోర్‌రెడ్డి వైఎస్సార్‌సీపీలో చేరారు. సోమవారం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఆయన.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. కిషోర్ రెడ్డితో పాటు భూమా వీరభద్రారెడ్డి, గంధం భాస్కర్‌రెడ్డి, అంబటి మహేశ్వరరెడ్డి, పలువురు స్థానిక బీజేపీ నేతలు సైతం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి (నాని), వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆళ్ళగడ్డ బీజేపీ ఇంఛార్జి భూమా కిషోర్ రెడ్డి. కిషోర్ రెడ్డితో పాటు వైఎస్ఆర్‌సీపీలో చేరిన భూమా వీరభద్రారెడ్డి, గంధం భాస్కర్‌రెడ్డి, అంబటి మహేశ్వరరెడ్డి, పలువురు స్థానిక బీజేపీ? నేతలు ఉన్నారు. 'భూమా అఖిల ప్రియ ఓ క్రిమినల్. ఆమె.. ఆమె భర్త కలిసి కిడ్నాప్‌లు, దొంగ తనాలు, కబ్జాలు చేస్తున్నారు. అలాంటి అరాచక వాదులు గెలవకూడదు అని వై ఎస్సార్ కాంగ్రెస్ లో చేరాను. ఆళ్లగడ్డలో వైఎస్సార్‌సీపీ భారీ మెజారిటీతో గెలుస్తుంది. గంగుల నానిని గెలిపించడం కోసం భూమా కుటుంబం పనిచేస్తుంది. భూమా కుటుంబ మొత్తం అఖిల ప్రియకి వ్యతిరేకంగా పనిచేస్తాం. సీఎం జగన్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి పార్టీలో చేరాను. ఏపీలో బీజేపీ నాయకులు టీడీపీ ఇచ్చే సీట్ల కోసం ఎదురు చూస్తున్నారేగానీ.. నేతల, కార్యకర్తల మనోభావాలను పట్టించుకోవడం లేదు' భూమా కిషోర్ అన్నారు.పీసీసీ కిసాన్ సెల్ ప్రెసిడెంట్ జెట్టి గురునాథరావు, జంగారెడ్డిగూడెం మాజీ జెడ్పీటీసీ ముప్పిడి శ్రీనివాస్ సీఎం జగన్ సమంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ పీవీ మిథున్‌రెడ్డి, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ నాని పాల్గొన్నారు.



## బస్సుల కొనుగోళ్లలో ప్రభుత్వానికి మోసం

- రవాణాశాఖకు పన్నుల ఎగవేత..ఆదాయానికి గండి
- నారాయణ అనుచరుల ఇల్లపై దాడుల్లో నగదు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి

నెల్లూరు,మార్చి4(శ్రీచక్ర):

నెల్లూరు నగరంలో మాజీ మంత్రి నారాయణ అనుచరుల ఇళ్లలో జరిగిన పోలీస్ సోదాల విషయంలో ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి మీడియాకు వివరాలు తెలియజేశారు. రాజకీయాలకు ఈ సోదాలకు సంబంధం లేదని ఆయన స్పష్టత ఇచ్చారు. నారాయణ విద్యాసంస్థల పేరుతో బస్సుల కొనుగోలు వ్యవహారంలో ప్రభుత్వాన్ని మోసం చేయాలని చూశారని, రవాణా శాఖకు రావాల్సిన ఆదాయానికి గండి కొట్టాలని ప్రయత్నించారని.. అందుకే ఆ కేసుతో సంబంధం ఉన్న అందరి ఇళ్లలో సోదాలు చేపట్టామని తెలిపారు. నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీకి అనుబంధంగా ఇన్స్ పైరా అనే సంస్థ ఉందని తెలిపారు ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి. ఆ సంస్థకు పునీత్ అనే వ్యక్తి డైరెక్టర్ గా ఉన్నారని, నారాయణ విద్యాసంస్థల్లో కూడా ఆయన డైరెక్టర్ గా ఉన్నారని చెప్పారు. 2023 జూన్ లో ఇన్స్ పైరా అనే కంపెనీ నారాయణ విద్యా సంస్థలతో ఒక ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు ఎస్పీ. ఈ ఒప్పందం ప్రకారం 92 కొత్త బస్సుల కోసం రూ. 20.8 కోట్లకు ఇన్స్ పైరా సంస్థ ఆర్డర్ పెట్టిందని, అయితే ఇన్ వాయిస్ మాత్రం నారాయణ విద్యా సంస్థల పేరు మీద తీసుకున్నారని ఆయన వివరించారు. వాస్తవానికి విద్యా సొసైటీ కి చెందిన వాహనాలకు పన్ను తక్కువగా ఉంటుంది. అందుకే ఇన్స్ పైరా సంస్థ ఇక్కడ నారాయణ విద్యా సంస్థల పేరు వాడుకుందని అంటున్నారు నెల్లూరు జిల్లా ఎస్పీ. అయితే ఈ కేసులో జిల్లా రవాణా శాఖ అధికారికి ఈ గోల్ మాల్ పై సమాచారం అందిందని, ఆ సమాచారం ఆధారంగా తాము విచారణ చేపట్టామని, సోదాలు చేశామని చెప్పారాయన. బస్సులను నారాయణ సంస్థ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించినా.. ప్రతి నెలా ఇన్స్ పైరా సంస్థ ఆ బస్సులకు సంబంధించి అ÷-దదెను నారాయణ సంస్థలనుంచి వసూలు చేయడం విశేషం. వాహనాలను ఇన్స్ పైరా కొన్నా కూడా వాటిని నారాయణ సంస్థ కొన్నట్టు రవాణా శాఖకు చూపించారు. మరి వాటి యజమాని నారాయణ విద్యాసంస్థ అయితే.. ఇన్స్ పైరా కు సదరు సంస్థ అ÷-దదె ఎందుకు చెల్లిస్తోందనేదే ఇక్కడ అసలు ప్రశ్న. అంటే ఇక్కడ గోల్ మాల్ చేసి, ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టారని పోలీసులు తేల్చారు. నెల్లూరు జిల్లా రవాణా శాఖ అధికారులు బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నవారి ఇళ్లపై దాడులు చేశారు. ఈ దాడుల్లో కోటీ 81లక్షల రూపాయల సొమ్ము స్వాధీనం చేసుకున్నారు. ఈ సొమ్ముకి సదరు యజమానులు లెక్క చూపించకపోవడం విశేషం. దీన్ని ఆదాయపు పన్ను శాఖకు అప్పగిస్తున్నట్టు తెలిపారు పోలీసులు. తప్పుడు డాక్యుమెంట్ల తో వాహనాలను రిజిస్ట్రేషన్ చేసిన కేసులో పూర్తి స్థాయి విచారణ చేపట్టామన్నారు. ఈ వ్యవహారంలో పునీత్ పై కేసు నమోదు చేశామని, విచారణ కొనసాగుతోందని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి చెప్పారు. డైరెక్టరేట్ ఆఫ్ రెవిన్యూ ఇంటలిజెన్స్ విభాగం ఈ మోసాన్ని గుర్తించిందని తెలిపారు డీటీసీ చందర్. రవాణా శాఖ కమిషనర్ కు ఫిర్యాదు రావడంతో ఆయన ఆదేశాల మేరకు తాము విచారణ చేపట్టామన్నారు. మొత్తం 92 వాహనాలు కొనుగోలు చేశారని, నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించి పన్ను ఎగ్గొట్టారని అన్నారు. రూ.10 కోట్లకు పైగా పన్ను చెల్లించాల్సి ఉండగా కేవలం రూ.22.25 లక్షలు మాత్రమే పన్ను కట్టారన్నారు. నారాయణ సంస్థకు నోటీస్ లు ఇచ్చి వివరణ తీసుకుంటున్నామని, అవసరమైతే ఆయా బస్సుల్ని సీజ్ చేస్తామని చెప్పారు డీటీసీ చందర్. బస్సుల రిజిస్ట్రేషన్లలో జీఎస్టీ అక్రమాలకు కూడా పాల్పడినట్టు గుర్తించామని అన్నారు.

## పికె కు ఇక్కడ ఏం తెలుసు : జోగి రమేశ్

విజయవాడ,మార్చి4(ఆర్ఎన్ఎ):

ఒక పీకే(పవన్ కల్యాణ్) అయిపోయాడు.. ఇప్పుడు ఇంకొక పీకే(ప్రశాంత్ కిషోర్) వచ్చాడంటూ.. మంత్రి జోగి రమేష్ విసుర్లు విసిరారు. తాజాగా ఏపీ రాజకీయాలపై ప్రశాంత్ కిషోర్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. మంత్రి జోగి రమేష్ పలు ప్రశ్నలు సంధించారు. ప్రశాంత్ కిషోర్‌కి అసలు ఆంధ్రాలో టీమ్ ఉందా?.. అతను సర్వేలెప్పుడు చేశాడు?. ఐ ప్యాక్ కి ప్రశాంత్ కిషోర్ కి సంబంధం లేదు. ఎల్లో మీడియాలో డబ్బాలు కొట్టేందుకు ఆయనేవో రెండు మాటలు మాట్లాడాడు. ప్రశాంత్ కిషోర్ పెట్టిన పార్టీ ఏమైంది?. ప్రశాంత్ కిషోర్ ని ఎవరూ పట్టించుకోరు. టీడీపీ రాసి ఇచ్చిన స్క్రిప్ట్‌నే పీకే చదువుతున్నారని అంటూ విమర్శలు గుప్పించారు.

# గూడూరులో జనసేన కొట్టే వారి ప్రచార రథాలు

● జండా ఊపి ప్రారంభించిన పాశం సునీల్ కుమార్,కొట్టే వెంకటేశ్వర్లు

**గూడూరు, మార్చి4(శ్రీచక్ర) :**

గూడూరు పట్టణ పరిధిలోని దివిపాలెం వద్ద గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ కొట్టే వారి కార్ల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గూడూరు ఉమ్మడి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీల కలయికను రాష్ట్ర ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు . కొట్టేవారు తలపెట్టిన ఈ ప్రచార ర్యాలీ విజయవంతం కావాలని కోరుకుంటున్నామన్నారు . తెలుగుదేశం పార్టీ ఇబ్బందుల్లో ఉన్న సమయంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మా జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలిసి తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీలు కలిసి ఎన్నికల్లో పనిచేస్తాయని ప్రకటించి తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని ఆయనకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు. అనంతరం జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వా హక కమిటీ రాష్ట్ర కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్ర శేఖర్ రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కొట్టే వారి కుటుంబాలను ఐక్యం చేసి జనసేన పార్టీ మరియు తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నామని తెలిపారు . కొట్టే ఉదయ భాస్కర్ %చీ=×% సహకారంతో కొట్టే ఇంటి పేరు కలిగిన పలువు జనసేన పార్టీ నాయకులు కొణిదల వారి విజయం కొట్టే వారి లక్ష్యం అనే నినాదంతో 25 కార్లతో ప్రచారం కార్యక్రమం గూడూరు పట్టణం, చిల్లకూరు, కోట, వాకాడు, కోట మండలాల్లో నిర్వహించడంజరిగిందని తెలిపారు.



## కంచే తగలబెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

**బాలాయపల్లి, మార్చి4(శ్రీచక్ర) :**

మండలంలోని కడగుంట గ్రామానికి చెందిన వప్పుతోట్టి అంకయ్య తండ్రి అంకయ్యకు చెందిన సర్వే నెంబర్ 174-69%ఖ% లో 2.10 ఎకరాలు, వప్పుతోట్టి అంకయ్య తండ్రి చిన్నమల్లయ్య కు 174-70%ఖ% లో 2 ఎకరాలు, కందిపాటి లక్ష్మి భర్త సురేష్ (లేట్ )కు 2ఎకరాలు చొప్పున ప్రభుత్వం వారు హక్కులు కల్పించి ఉన్నా గ్రామానికి చెందిన కొందరు ఉద్దేశపూర్వకంగా కట్టువ తగలబెట్టడాన్ని కేసు నమోదు చేయాలని సోమవారం రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివి రమణయ్య పేర్కొన్నారు. ఎవడైతే కటవ తగలబెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోన్నామన్నారు.ఇలాంటి కక్ష సాధింపు చర్యలకు పూనుకోకుండా చూడాలని పోలీసులను కోరారు.

## ఈవిఎమ్‌లపై అవగాహన కార్యక్రమం




**కోట, మార్చి4(శ్రీచక్ర) :**

కోట మండలంలోని స్థానిక ఎంపీడీవో కాన్ఫరెన్స్ హాల్ నందు ఈవీఎంలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మంగళవారం ఈవీఎంల ఇన్స్టక్టర్ కే. ప్రతాప్ ఆధ్వర్యంలో సెక్టార్, సూపర్వైజర్లు, బిఎల్వోలు,పంచాయితీ సెక్రటరీలు,సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసులు,వీఆర్వోలు, వీఆర్ఏలకు ఈవీఎంలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అనంతరం ఈవిఎమ్ ల ఇన్స్ట్రక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఈ వి ఎమ్ ల వినియోగంపై ముందుస్తుగా అవగాహన కలిగి ఉండాలన్నారు.రాబోయే ఎన్నికల్లో ఎలాంటి లోపాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు,సలహాలును అందజేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజరావు,డిప్యూటీ తహసీల్దార్ మల్లి ఖార్జున్ రావు,విఓపీఆర్డీ ఎస్ కే నయీమ్,స్థానిక పలు శాఖాధికారులు పాల్గొన్నారు.

## శ్రీ షిరిడి సాయిబాబా మందిరం 12వ వార్షికోత్సవ వేడుకలు

**కోట, మార్చి4(శ్రీచక్ర) :**

కోట మండలం శ్యామసుందరపురం గ్రామంలో నిర్మించి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరం12వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి కవితమ్మ దంపతుల ఆధ్వర్యంలో శ్రీ సాయి మార్గ్ ట్రస్ట్ సభ్యులుఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లపురెడ్డి గీతమ్మ,గణపర్తి చంద్రప్రసాద్ నాయుడు,సుచరిత,హరిహర రైస్ మిల్ అధినేత గంధం శ్రీనివాసులు,నిర్మలమ్మ లు విచ్చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు సాయినాధునికి పూజలు నిర్వహించి పాలాభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం హరిహర రైస్ మిల్ అధినేత గంధం శ్రీనివాసులు వారి సతీమణి నిర్మలమ్మ దాతృత్వంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 700 మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాద వినియోగం చేసుకున్నారు.అనంతరం సాయంత్రం ఏడు గంటలకు భజన సాయినాధుని పలకి సేవలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాల సేకరించారు.ఈ కార్యక్రమంలో తన్నీరు రత్నాకర్ రావు,లక్ష్మీ సునీత,ఆరూరు శ్రీనివాసులు రెడ్డి,శ్రీ సాయి మార్గ్ ట్రస్ట్ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్‌ను చెత్త రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దేందుకు స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ నిర్విరామంగా కృషి చేస్తా పొనకా దేవసేనమ్మ



**గూడూరు, మార్చి4(శ్రీచక్ర) :**

విజయవాడలోని స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ కార్యాలయంలో పాలక మండలి సమావేశం జరిగింది.ఈ సమావేశానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ అద్యక్షత వహించారు ముందుగా కొత్తగా ఎంపికైన మార్కాపురం, పిఠాపురం,బద్వేలు డైరెక్టర్లు ఆమెకు పూల బొకేలు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం సమావేశంలో పలు అభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు ఈ సందర్భంగా సంస్థ చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ... చెత్త రహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ను ఉంచడమే తమ లక్ష్యమని వివరించారు.అలాగే సంస్థ ఎండి గంధం చంద్రుడు గతేడాది స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ సాధించిన ప్రగతిని వివరించారు.స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా గతేడాదిలో రాష్ట్రానికి నాలుగు జాతీయ అవార్డులు,రాష్ట్రానికి ఒక అవార్డు లభించాయన్నారు. ఆలిండియా క్లీన్ సిటీలో నాలుగవ ర్యాంక్ గ్రేటర్ విశాఖపట్నంకు, విజయవాడకు ఆరో ర్యాంకు, తిరుపతికి ఎనిమిదో ర్యాంకు,గుంటూరుకు ఫాస్ట్ మూవింగ్ సిటీగా రెండో ర్యాంకు,పులివెందులకు క్లీన్ సిటీగాను,నాలుగు పట్టణ స్దానిక సంస్దలు విజయవాడ,తిరుపతి,గుంటూరు ఐదు స్టార్ సర్టిఫికేషన్ లను పొందామని గంధం చంద్రుడు తెలిపారు.ఇలా సాధించిన ప్రగతిని ఆయన సమావేశంలో వివరించారు.

## ఉజ్వల పథకం ప్రజాసంక్షమం



**బాలాయపల్లి, మార్చి4(శ్రీచక్ర) :**

ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ శ్రీ ఎస్ ఎస్ ఆర్ నాయుడు పేర్కొన్నారు. సోమవారం బాలాయపల్లి లో ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద 100 మందికి పైగా లబ్ధిదారులకు భారత్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా, ఉజ్వల గ్యాస్ కనెక్షన్లను ఉచితంగా పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఏ నియోజ కవర్గంలో లేని విధంగా వెంకటగిరి నియోజక వర్గంలో ఉజ్వల యోజన కింద వచ్చే గ్యాస్ కనెక్షన్లు, పీఎంఏవై ఇల్లు, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాలు అర్హులైన వారందరికీ ఉచితం గా ఉజ్వల యోజన కింద గ్యాస్ కనెక్షలను ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముని సుబ్రహ్మణ్యం , మండల అధ్యక్షులు నీల కంఠ మురళి, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలోమహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ మేరిగ మురళి ఆధ్వర్యంలో భారీ చేరికలు



**గూడూరు, మార్చి4(శ్రీచక్ర) :**

తెలుగుదేశం పార్టీ యువకులు కొల్లపూడి ఏడుకొండలు, దొడ్ల శ్రీనివాసులు నాయకత్వంలో సోమవారం భారీగా యువత వైకాపాలో చేరారు. పట్టణంలోని 6 వార్డుకు చెందిన 150 మంది యువతను స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, గూడూరు వైఎస్ఆర్సిపి అభ్యర్థి మేరిగ మురళి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన యువత మే రిగ మురళిని గజమాలతో ఘనంగా సత్కరించారు. సందర్భంగా మెరుగు మురలి మాట్లాడుతూ టిడిపి పార్టీకి చెందిన యువత జగన్మోహన్ రెడ్డిపై అభిమానంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని అక్కున చేర్చుకుంటానని ఏ సమయంలో ఎటువంటి అవసరం వచ్చిన తనకు ఫోను ద్వారా సమాచారం అందించినట్లయితే ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పనిమనిషే కిడ్నాపర్

**హైదరాబాద్,మార్చి4(శ్రీచక్ర) :**

పనిమనిషిగా ఇంట్లో చేరిన రెండు రోజులకే 9 నెలల చిన్నారిని ఎత్తుకెళ్లిందో రాక్షసి. తల్లిదండ్రులు గమనించి.. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు... సీసీ ఫుటేజ్ ఆధారంగా... కొన్ని గంటల్లోనే కేసును ఛేదించారు. జహీరాబాద్‌లో నిందితురాలని పట్టుకున్నారు. చిన్నారిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. చిన్నారి దొరకడంతో అటు పేరంట్స్, ఇటు పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు. కాస్త ఆలస్యమయితే... నిందితురాలు... తప్పించుకునేదని పోలీసులు అన్నారు. హైదరాబాద్ పాతబస్తీలోని మాదన్నపేటలో జరిగిందీ కిడ్నాప్. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన షహనాజ్‌ఖాన్ అనే మహిళ... చిన్నారి ఇంట్లో రెండు రోజుల క్రితమే పనికి కుదిరింది. చిన్నారి ఆరోగ్యం సరిగాలేకపోవడంతో... చంచల్‌గూడలోని నర్సింగ్‌హోమ్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆ సమయంలోనే... చిన్నారి కిడ్నాప్ అయ్యింది. ఇంట్లో పని ముగించుకుని... ఆస్పత్రికి వచ్చిన షహనాజ్‌ఖాన్ ఎవరికీ తెలియకుండా పాపను ఎత్తుకెళ్లింది. చిన్నారి కనిపించకపోవడంతో... వెంటనే పోలీసులను ఆశ్రయించారు తల్లిదండ్రులు. సమీపంలోని సీసీ కెమరాలను పరిశీలించిన పోలీసులు... షహనాజ్‌ఖాన్ పాపను కిడ్నాప్ చేసినట్టు గుర్తించారు. ఆమె అక్కడి నుంచి ఎక్కడెక్కడికి వెళ్లిందని.. సీసీ ఫుటేజ్‌ను పరిశీలించారు. హైదరాబాద్ ఎంజీబీఎస్‌లో జహీరాబాద్ బస్సు ఎక్కినట్టు గుర్తించారు. వెంటనే జహీరాబాద్ పోలీసులను అప్రమత్తం చేశారు... మాదన్నపేట పోలీసులు. జహీరాబాద్ పోలీసులు వెంటనే... బస్టాండ్ దగ్గరకు చేరుకుని వేచి చూశారు. షహనాజ్‌ఖాన్ ఎక్కిన బస్సు కోసం ఎదురుచూశారు. ఆ బస్సు రాగానే అప్రమత్తమయ్యారు. చిన్నారితోపాటు బస్సు దిగిన షహనాజ్‌ఖాన్‌ను వెంటనే అదుపులోకి తీసుకున్నారు. చిన్నారిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. కిడ్నాప్ జరిగిన కొన్ని గంటల్లోనే పోలీసులు కేసును ఛేదించారు. చిన్నారిని సేఫ్‌గా పేరంట్స్‌కు అప్పగించారు. నిందితురాలు షహనాజ్‌ఖాన్... ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మహిళగా గుర్తించారు. అయితే... ఆమె చిన్నారిని ఎందుకు కిడ్నాప్ చేసింది...? ఎక్కడికి తీసుకెళ్లాలని అనుకుంది...? ఆమె వెనుక కిడ్నాప్ ముఠా ఉందా..? అన్న కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. చిన్నారి క్షేమంగా తమ చెంతకు చేరడంతో తల్లిదండ్రులు సంతోషపడుతున్నారు. పాప కిడ్నాప్ అయినట్టు వెంటనే గుర్తించడం... త్వరత్వరగా దర్యాప్తు జరగడంతో నిందితురాలిని పట్టుకోగలిగారు. చిన్నారులను కిడ్నాప్ చేసి... వారిని చిత్రహింసలు పెట్టి దివ్యాంగులుగా మారుస్తున్న ఘటన వెలుగుచూసింది. పిల్లలను దివ్యాంగులుగా మార్చి.. వారితో బెగ్గింగ్ చేయిస్తోంది ఈ ముఠా. ఈ మధ్య కాలంలో పిల్లల కిడ్నాప్‌లు ఎక్కువవుతున్నాయని... చిన్న పిల్లలను తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని సూచిస్తున్నారు పోలీసులు. గుర్తు తెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**